



www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## రెపోరేట్‌లో కానరాని మార్పులు

- యధాతథంగా ద్రవ్యపరపతి విధానం
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



ముంబై,ఫిబ్రవరి6 రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యధాతథంగా

➤ 2వ పేజిలో..


SATURDAY 07TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 307 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 07 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 307 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

- కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి
- అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం
- బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
- మున్సిపల్ ఎన్నకల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ది సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



నిజామాబాద్,ఫిబ్రవరి6 (అక్షరం న్యూస్)

నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా ఇమారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల

➤ మిగతా 2వ పేజిలో..



## హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

- మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది
- 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఫిబ్రవరి6 హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో

➤ మిగతా 2వ పేజిలో..

## గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

### ముగ్గురు మావోయిస్టుల మృతి

రాయపూర్, ఫిబ్రవరి6 ( (అక్షరం న్యూస్)

మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ÷ూఒఖీ స్వాధీనం చేసుకున్నాయి

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రజలే మిమ్ములను వద్దనుకున్నారు

- ఇప్పుడు న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటారా
- ప్రశాంత్ కిశోర్‌కు చీఫ్ జస్టిస్ చురకలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( (అక్షరం న్యూస్)

ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన

➤ మిగతా 2వ పేజిలో..

## కాంగ్రెస్ 75 శాతానికి పైగా స్థానాలు గెలుస్తుంది..

### ప్రచారంలో మంత్రి దామోదర రాజనర్సింహా

రంగారెడ్డి,ఫిబ్రవరి6 తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి ప్రధాన పార్టీలు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ కీలక వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 75 శాతానికి పైగా స్థానాలు గెలుస్తుందని అన్నారు. ప్రచారంలో అమ్మా.. బాగున్నారా.. మా పాలన ఎలా ఉంది.. పథకాలు అందుతున్నాయా.. మీ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అంటూ... ఓటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ పలకరించారు. 14వ వార్డు అభ్యర్థి అందెమోహన్ తరపున ఇంటింటి ప్రచారానికి వచ్చిన ఆయన స్థానిక భవాని మాత ఆలయం దగ్గర రచ్చబండ ఏర్పాటు చేసి

➤ మిగతా 2వ పేజిలో..

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

- పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం
- కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం
- మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి6 (అక్షరం న్యూస్)

తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు

➤ మిగతా 2వ పేజిలో..

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

- ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న
- తెలంగా జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్,ఫిబ్రవరి6 (అక్షరం న్యూస్)

మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే

➤ మిగతా 2వ పేజిలో..

## జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

- పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి
- కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి
- మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు



సంగారెడ్డి,ఫిబ్రవరి6 (అక్షరం న్యూస్)

:కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారం ను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గం లోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం

➤ మిగతా 2వ పేజిలో..

## రెపోరేట్‌లో కానరాని మార్పులు

➢ మొదటి పేజి తరువాయి

ఉంచిం ది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

## గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

➢ మొదటి పేజి తరువాయి

భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

➢ మొదటి పేజి తరువాయి

తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో భాజపా సర్కార్ ఉన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గె÷ట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు. బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు..

## కాంగ్రెస్ 75 శాతానికి పైగా స్థానాలు గెలుస్తుంది

➢ మొదటి పేజి తరువాయి

మహిళలతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలువీధుల్లో తిరిగి కాంగ్రెస్ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. తమ అభ్యర్థి అందెమోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు దామోదర రాజనర్సింహ. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో 75శాతానికి పైగా గెలుస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. సీఎం పని తీరుతో ప్రజలు సంతృప్తి గా ఉన్నారని అన్నారు రాజనర్సింహ.

## సిగాచీ మృతుల కుటుంబాలకు మోసం

ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తా

సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్

సంగారెడ్డి,ఫిబ్రవరి6: సిగాచీ బాదిత కుటుంబాలకు కోటి ఇచ్చినట్లు రుజువు చూపితే తాను రాజకీయాల నుంచి వైదొలుగతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, మరుసటి రోజు మాత్రమే సీఎం వచ్చారన్నారు. కంపెనీ రూ.25 లక్షలు ఇచ్చినా.. రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను గుర్తుచేస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచుతామని బాండ్ పేపర్‌పై రాసిచ్చినా అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి కోసం కేసీఆర్ ఇచ్చిన లక్షా 116 రూపాయల కంటే రేవంత్ తులం బంగారం అదనంగా ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు.

## ప్రజలే మిమ్మలను వద్దనుకున్నారు

➢ మొదటి పేజి తరువాయి

న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ (అరతి౹÷బి ఏబీబబితిఇ౹ ÷ాబీసాజీ ఐజీనిబి) నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది.

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది.

## నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

➢ మొదటి పేజి తరువాయి

కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ది చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

➢ మొదటి పేజి తరువాయి

గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

➢ మొదటి పేజి తరువాయి

ఆధారపడి ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

## హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

హైదరాబాద్,ఫిబ్రవరి6 హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, నగర పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు.

÷-రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రోగ్రాం కింద, 7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పడమటి కారిడార్‌లో ఎఐఎ÷ు మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ్గ÷÷-లఓల్గ÷వర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్ట్రన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగు తున్నాయని తెలిపారు. ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు. తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మందమల్లమ్మ జంక్షన్ వద్ద్గ÷÷-లఓల్గ÷వర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు.దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు. ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు.ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు.

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు.హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు. అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ఎ÷-లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు.దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు. పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశరలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదాసిద్ధంగా ఉంది,

మున్సిపాలిటీ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ తనతో పాటు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు అయ్యాము అంటే ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఎలాంటిదో స్పష్టం అవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## ఏడుపాయలలో శివరాత్రి జాతర

### 15 నుంచి 17 వరకు నిర్వహణ

మెదక్,ఫిబ్రవరి6 అత్యంత వైభవంగా జరిగే రెండో అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత మహాజాతరకు ముహూర్తం ఖరారైంది. ఏడు పాయల మధ్య వెలిసిన ఆ వనదుర్గమ్మ కు శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహిస్తారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం , ఆలయ కమిటీ సర్వ సిద్ధం చేస్తోంది. మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి, అమ్మవారి పాదాల చెంత నుంచి ప్రవహించే ఈ పవిత్ర క్షేత్రానికి ఏటా కోట్లాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఈ ఏడాది కూడా జాతరలో భాగంగా మొదటి రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు మంజీరా నది పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవారిని దర్శించుకోనున్నారు. రెండో రోజైన ఫిబ్రవరి 16న జాతరలోనే ప్రధాన ఘట్టమైన 'బండ్ల ఉత్సవం' అత్యంత కోలాహలంగా సాగుతుంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తమ ఎడ్లబండ్లను రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదర్శనగా తిరుగుతూ మొక్కులు తీర్చుకుంటారు. ఆఖరి రోజైన ఫిబ్రవరి 17న రథోత్సవంతో ఈ మహా క్రతువు ముగుస్తుంది.

# మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 6 /అక్షరం న్యూస్-**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె. గంగాధర్, జిల్లా విద్యాధికారి యాదయ్యలతో కలిసి ఆయన రాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఒక్కో బృందానికి ఒక పోలింగ్ అధికారి (పీ.ఓ.), ఒక అసిస్టెంట్ పోలింగ్ అధికారి (ఏ.పీ.ఓ.), ముగ్గురు ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ.)ల చొప్పున సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. రాండమైజేషన్ ద్వారా బెల్లంపల్లి మున్సిపాలిటీకి 68 బృందాలు, చెన్నూరు మున్సిపాలిటీకి 36 బృందాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి 45 బృందాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 30 బృందాలు, మంచిర్యాల నగరపాలక సంస్థకు 265 బృందాలు కేటాయించామని వివరించారు.

ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బంది తమకు కేటాయించిన స్థానాల్లో సమన్వయంతో పనిచేసి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు. ఇందుకోసం బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట, క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాల్లో, మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధికి సంబంధించి నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 8, 9 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఇందుకు ఫారం--12తో పాటు ఓటరు ఎపిక్ కార్డు తీసుకురావాలని సూచించారు.




మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల గ్రామంలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో బజార్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో అటవీ శాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో సూపర్ బజార్ ఏరియాలోని ఆర్.కె.సి.ఓ.ఏ. క్లబ్‌లో, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుంది..

## ఇల్లందు మున్సిపల్ 11, 12,13 వ వార్డులలో ఎన్నికల ప్రచారంలో మల్లి బాబు యాదవ్ ...





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6/ వైరా (అక్షరం న్యూస్ )**

కాంగ్రెస్ పార్టీ హయాంలో మాత్రమే పల్లెలతో పాటు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ ప్రాంతాలకు చేసింది ఏమీ లేదని, ఇల్లందు 12వ వార్డు అభ్యర్థి సోదరీమణి రంప రమ్య ని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.

ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గత మూడు రోజుల నుండి పర్యటిస్తున్న మల్లి బాబు యాదవ్ శుక్రవారం 11 12 13 వార్డులలో ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలోని అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, బడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని విస్మరించిందని,

పది సంవత్సరాలపాటు పరిపాలించి తెలంగాణను నిలువు దోపిడీ చేసిందని, అలాంటివారు మళ్లీ వచ్చి అభివృద్ధి చేస్తామని చెప్పే మోసపూరితమైన మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కేవలం రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పారదర్శకంగా అనేక పథకాలను అవినీతికి తావు లేకుండా మంజూరు చేసిందని, మంత్రి పొంగులేటి నన్న ప్రత్యేక శ్రద్ధతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా ఇల్లందు మున్సిపాలిటీని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నారని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 11 13 వార్డుల అభ్యర్థులు వెంకటలక్ష్మి, సాయి సుధా జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ ధనియాకుల హనుమంతరావు,తోటకూరి శివయ్య, గింజల నర్సిరెడ్డి, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, దమ్మాలపాటి సత్యం, శంకువార్ మోహన్, శంకువార్ రాజు, నన్నే బోయిన రవి, వెంకన్న మద్ది జంపయ్య బంటు ఐలయ్య యాదవ్ పెద్ది ని హరిబాబు , గుండెపాక కిరణ్ ఆముదాల శ్రీనివాస్, బాల ప్రసాద్, కె.మధు, ఎర్రం కుమార్ ఇసుకపల్లి శ్రీనివాస్, కోపెల్ల రవి గంగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా రఘునాథపల్లి వాసవిక్లబ్.. వనితా క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం






జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 06:

రఘునాథపల్లి వాసవిక్లబ్, వనితా క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో వాసవిక్లబ్ అధ్యక్షులుగా కూరెళ్ల ఉపేందర్ (పెద్ద), ఉపాధ్యాక్షులుగా కూరెళ్ల చిన్న ఉపేందర్, కార్యదర్శిగా పజ్జూరి రాజు, కోశాధికారిగా లగిశెట్టి వీరలింగంలు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే వనతిక్లబ్ అధ్యక్షురాలీగా కూరెల్లి 'రేణుక, కార్యదర్శిగా పోకల లావణ్య, కోశాధికారి కూరెల్లి ఉష, ఉపాధ్యాక్షురాలు ఓరుగంటి శోభరాణిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా కేసిజిఏఫ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు సిద్ధ వెంకట సూర్యప్రకాశ్. కేసిజిఏఫ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యాకులు పవిత్రం శ్రీనివాస్, డిస్ట్రిక్ గవర్నర్ మంచాల విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు ఆదర్శంగా నిలువాలని అన్నారు. వనితా క్లబ్ సభ్యులు, మహిళలు సామాజిక సేవలో ముందుండాలని అన్నారు. కార్యక్రమం అనంతరం వాసవిక్లబ్, వనితాక్లబ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు కిషోర్, విడియాల నూతన్ కుమార్, రామ్ రవిందర్. గోపారపు రామ ఉపేందర్, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, గుండ రవీందర్, వరూధుని మాదంశెట్టి, పడకంటి రవీందర్, శ్యాంశెట్టి శంకరయ్య, తాటి పేల్లి లావణ్య, గన్ను స్నేహలత, గంగిశెట్టి అనుజ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పోకల శివకుమార్, సోమేశ్వర్, హరిప్రసాద్, చిరంజీవి. ఓరుగంటి శంకర్ లింగం, మణికంఠ, వేణు, మురళి, సత్తయ్య, పోషనాథం, వజ్రయ్య, సంతోష్, మండలంలోని అన్ని గ్రామాల ఆర్య వైశ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## నరాషాలపల్లి రెండవ డివిజన్లో వెంగళ బాబు ఎన్నికల ప్రచారం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం నగర పాలక సంస్థ రెండవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంగళ బాబు తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్రవారం శాల పల్లె జంగాలపల్లి కృష్ణానగర్ ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. కార్యకర్తలు నాయకులు మహిళలు శ్రేయోభిలాషులతో ఆయన ఇంటింటా తిరిగి ఓట్లు అడిగారు. డివిజన్ అభివృద్ధికి 24 గంటలు పని చేస్తానని అన్నారు.

## 33 వ డివిజన్ పోరాటపల్లి అన్నపూర్ణ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి మెరుగు భూలక్ష్మి ఇంటింటా ప్రచారం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈనెల 11న జరిగే రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికల్లో 33 వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెరుగు భూలక్ష్మి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేయోభిలాషులతో కలిసి పోరాటపల్లి అన్నపూర్ణ కాలనీలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇల్లులు తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. తనకు ఓటు వేయాల్సిందిగా ఆమె అభ్యర్థించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ రెడ్డి గొడుగు శీను వెంకటేష్ అహ్మద్ బాబా కిషన్ రెడ్డి ఆంజనేయులు ఎన్ రెడ్డి భాగ్య పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు ఆమె వెంట పాల్గొంటున్నారు.

## దోమల నివారణకు రత్నాపూర్ లో ఫాగింగ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం రాత్రి ఫాగింగ్ చేయడం జరిగింది సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు ఆధ్వర్యంలో ఫాగింగ్ చేశారు దోమల నివారణకు రత్నాపూర్ రాంనగర్ తదితర ప్రాంతాలలో ఫాగింగ్ చేయడం జరిగింది.

## కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

### కాంగ్రెస్ పార్టీ గెలుపు .... కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి మలుపు ..





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పాల్వంచ లోని 33,34,35,36 డివిజన్ లలో పోటీ చేస్తున్నసిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు , స్థానిక నాయకులతో కలిసి డివిజనలలో విస్తృత ప్రచారం నిర్వహించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు,.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని , కొత్తగూడెం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని వారు అంటూ , హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ , సిపిఎం శ్రేణులు , పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మల తొలగింపు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్:.**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ చుట్టూ పెరిగిన తుమ్మల తొలగింపు పనులను శుక్రవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. 5 లక్షల గ్యాలన్ ల వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మల పెరిగాయి. దీంతో జెసిబి యంత్రంతో వీటిని తొలగించడం జరిగింది. అదేవిధంగా సింగరేణి నర్సరీ నుండి రాంనగర్ వరకు రోడ్డు వెంబడి పెరిగిన తుమ్మలు చెత్తాచెదారం తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బత్తిని ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు బోగే సతీష్, సోమరపు కనకయ్య, సూత్రం నరేష్, సూత్రం శ్రీధర్ పాల్గొన్నారు.



# గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి నాది..



## ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి...
## బీఆర్ఎస్ పాలనపై ధ్వజం.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)

ఏదులాపురం : "గత పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం కూడా ఆనాటి 'దొర'కు లేకపోయింది. కానీ మా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. మీరు అభ్యర్థులను గెలిపించండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శు క్రవారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీలోని 1,21,19,18,31,32,17,14,16వ వార్డుల్లో ఆయన విస్తృతంగా రోడ్ షో నిర్వహించారు.

**మాయ మాటలు నమ్మొద్దు..**

రెడ్డిపల్లి (1వ వార్డు) నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ముత్తగూడెం, గొల్లగూడెం, బారుగూడెం మీదుగా ఏదులాపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే రంగు రంగుల కండువాలు వేసుకుని మాయ మాటలు చెప్పేందుకు వస్తారు. గతంలో 'వరి వేస్తే ఉరి' అని రైతులను భయపెట్టిన వారు నేడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటోందని గుర్తు చేశారు.



**సొంతింటి కల నెరవేరుస్తాం..**

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీలో మొదటి విడత కింద ఇప్పటికే 587 ఇళ్లు మంజూరు చేశామని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెండో విడత జాబితాను విడుదల చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు స్థలాలు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.

**హోరెత్తిన రోడ్ షో..**

మంత్రి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు హారతులతో స్వాగతం పలకగా, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి, నినాదాలతో హోరెత్తించారు. ఆయా వార్డుల అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## 12వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి.. సిఐటియు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6/ తల్లాడ (అక్షరం న్యూస్)**

దేశవ్యాప్తంగా ఈనెల 12వ తేదీన జరుగు కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు తల్లాడ మండలం సిఐటియు మండల కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి తూము విష్ణువర్ధన్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఇప్పటికి వచ్చి 12 సంవత్సరాలు అయినది అప్పటినుంచి కార్మికులకి వ్యతిరేకమైన చట్టాలను చేస్తూ కార్మికుల ఇబ్బందులకు గురి చేస్తూ వివిధ రకాల చట్టాలను ముందుకు తీసుకొచ్చి ఇబ్బందులకు గురిచేస్తుంది ఇదివరకి రైతు చట్టాలని చేసి రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ ముట్టడి కార్యక్రమం జరిగి రైతు చట్టాలని వెనక్కి తీసుకునే విధంగా రైతు సంఘాలు పోరాటం చేసినవి అంతే విధంగా కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ను వెనక్కి తీసుకునే విధంగా మనము కూడా గ్రామస్థాయి నుంచి

ఢిల్లీకి వినిపించే విధంగా మన సమ్మె సైరన్ను మోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్ మండల నాయకులు భవాని ఇబ్రహీం రమేష్ నరసింహారావు ఎల్లారావు వాసు భాస్కరరావు విజయ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## హైనా దాడిలో గేదె దూడ మృతి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/ ( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 06:**

హైనా దాడిలో గేదె దూడ మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మితండ గ్రామ పంచాయతీ పరిధిలోని రామచంద్రగూడెంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. మేకల కరుణాకర్ కు చెందిన గేదె దూడెను తన వ్యవసాయ బోరు వద్ద కొట్టంలో కట్టివేయగా హైనా దాడి చేసి చంపేసింది. గేదె దూడపై జరిగిన దాడి హైనా చేసినట్లుగా అటవీ శాఖ అధికారులు నిర్ధారణ చేసి ధ్రువీకరించారు.



# దేశవ్యాప్త సమ్మె ఫిబ్రవరి 12 గురించి

## జిల్లా రవాణా శాఖ అధికారి జగదీష్ కి ఆటో, మోటార్ రంగా జేఏసీ వినతిపత్రం...
## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..
## కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలి...
## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం రద్దు చేయాలి...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవనభృతి 12000 చెల్లించాలని , సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు . ఆటో ఈఎంఐ కిస్తీలు ( ఫైనాన్స్ ) కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు . ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో

ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆటో కార్మికులు కిరాయిలు లేక అడ్డా ల మీద కూర్చుని ఏ కిరాయి దొరుకుతుందా ఎవరు వస్తారు అని ఎదురుచూస్తున్నారు .అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో కూడా రాపిడో లాంటి ప్రైవేట్ సంస్థలు వస్తున్న పరిస్థితి కనిపిస్తుంది . ఇప్పటికే కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు రాపిడో లాంటి సంస్థలు గుది బండగ మారాయి . రవాణా కార్మికులకు ఓలా ఉబర్ లాంటి ప్రైవేట్ యాప్ రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి యు యాప్ ప్రవేశపెడతానని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పిస్తానని హామీ ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగాని రవాణా శాఖ మంత్రి పొన్నం



ప్రభాకర్ గౌడ్ కానీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్థకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలన్నారు . రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు . ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ జీవన భృతి 12000 వెంటనే చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి పాల్వంచ కృష్ణ , సీఐటీయూ జిల్లా ఉపేందర్ , ఏఐటీయూసీ పేరబోయిన మోహన్రావు , బిఆర్టియు షేక్ సత్తార్ , టి యు సి ఐ శ్రీను మరియు నాయకులు ఆజాద్ , నాగరాజు ,

దేవ , రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు బుక్స్ పెన్నులు ఫ్యాట్స్ పంపిణీ..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6/ వైరా (అక్షరం న్యూస్)**

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో సామినేని రామప్పరావు కుమారుడు కోదండరాం జన్మదినం సందర్భంగా బిల్లుపాడు హైస్కూల్ విద్యార్థులకు బుక్స్ పెన్నులు ప్యాడులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ బిల్లుపాడు సర్పంచ్ ఏనిక కృష్ణవేణి పాల్గొని

విద్యార్థులకు బుక్స్ పెన్నులు ఫ్యాట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు జక్కంపూడి రమేష్ ఆర్ ఎం పి రామకృష్ణ మాజీ ఎంపీటీసీ బత్తుల రామదాసు హై స్కూల్ హెచ్ఎం స్కూల్ టీచర్స్ వీరంతా కలిసి కోదండరాం కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

## 20వ వార్డులో కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

**ప్రచారంలో పాల్గొన్న నడిమింటి శ్రీనివాస్ (నేషనల్ ధోబి రిజర్వేషన్ కన్వీనర్)**

**మహబూబ్నగర్ క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 6**

మహబూబ్నగర్ పట్టణం మహబూబ్నగర్ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 20వ వార్డులో బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు విస్తృత ప్రచారం చేసిన నడిమింటి శ్రీనివాస్ (నేషనల్ ధోబి రిజర్వేషన్ కన్వీనర్). ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారని కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తే మంచి సేవలు అందిస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యం.బి బాలకృష్ణ రైతు సంఘం నాయకులు, అంజలి జిల్లా ప్రధాన కార్యదర్శి, రాజేష్ పిట్టల నరేష్, బుక్క నరేష్, హన్వాడ మండల నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని యువకుని బెదిరింపు..



## -సిఐ చొరవతో టవర్ దిగిన యువకుడు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 06: కుటుంబ కలహాలతో సెల్ టవర్ ఎక్కి కింద దూకి ఆత్మహత్య చేసుకుంటానని యువకుడు బెదిరించిన సంఘటన మండల




కేంద్రంలోని వరంగల్– హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన శుక్రవారం చోటు చేసుకుంది. కరీంనగర్ పట్టణంలోని ఖర్జన గడ్డకు చెందిన తాపీ మేస్త్రి పని చేసే సల్మాన్ జుబేల్ (35) కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపానికి గురై మండల కేంద్రంలోని సెల్ టవర్ ఎక్కి సుమారు గంట సేపు టవర్ పై ఉన్నాడు. సెల్ టవర్ పై నుండి కింద దూకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో ఆ చుట్టు పక్కల ఉన్నవారు భయభ్రాంతులకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ పోలీస్

సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకోని యుకుడికి నచ్చజెప్పడంతో టవర్ దిగాడు.. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మండలంలోని మంగలిబండతండకు చెందిన మరో మేస్త్రి గంపల ప్రసాద్ తనకు డబ్బులు ఇవ్వాలని అందుకు ఇక్కడకు వచ్చానని, తనకు భార్య, కుమారుడు ఉన్నారని, గత మూడు సంవత్సరాలనుండి తనను కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేయడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్యహత్య యత్నానికి పాల్పడడానికి సిద్ధపడ్డానని సల్మాన్ జుబేల్ సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ తెలిపారు చా క చక్యంగా యువకుడిని రక్షించిన పోలీసులను స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# ఆపదలో అండగా ఉంటా కష్టంలో తోడుంటా

**సింహం గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడండి**
**పెద్దమ్మనగర్ స్మశాన వాటికి కోసం 5 గుంటల స్థలం కేటాయిస్తా**
**ప్రతి ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి ఒక లక్ష రూపాయలు సాయం**
**17వ వార్డులో కొలిపాక చిరంజీవి రోడ్ షో ప్రచారం**

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్




కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీల అబద్దపు మాటలతో ప్రజలు నాయకులు విసుగు చెందరని మోసం చేయడంలో రెండు పార్టీల నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు కొలిపాక చిరంజీవి. అపదలో అండగా ఉంటానని ఇంట్లో కష్టం వస్తే ప్రజలకు ఎల్లప్పుడూ తోడుంటా అని తెలిపారు పెద్దపల్లి పట్టణంలోని 17 వ వార్డులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పెద్దమ్మనగర్ లో అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ కార్యాలయం ప్రారంభించారు. ఈ ఎన్నికల ప్రచారానికి అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ చైర్మన్ అభ్యర్థి ముఖ్య అతిధిగా పాల్గొని కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సానుభూతితో ఓటు వేస్తే మళ్ళీ మోసపోతామన్నారు. ప్రతి మహిళను కోటిశ్వరులు చేస్తా అన్నారని 2500 ప్రతి మహిళాకు ఇస్తా అని గొంతుకోశారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు కాంగ్రెస్ అభ్యర్థులు ఓటు కోసం వస్తే బాకీ పడ్డ డబ్బులు అడిగి ఓట్లు అడగాలని ప్రజలకు సూచించారు నమ్మి మోస పోతే మరో మూడు సంవత్సరాలు గోసపడుతామన్నారు. సింహం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో 17 వార్డు అభ్యర్థి కొలిపాక చిరంజీవిని గెలిపించాలని కోరారు. 17 వార్డు అభ్యర్థిగా గెలిపిస్తే మేనమామ కానుక కింద లక్ష రూపాయల ఇస్తా అని అన్నారు. ఆడపిల్ల పుడితే వారికి కానుకగా ఇరవై వేలు. అబ్బాయి పుడితే పది వేలు ఈస్తామన్నారు. పెద్దమ్మనగర్ కి స్మశాన వాటికకు 5 గుంటల భూమి సొంత డబ్బులతో కోనివ్వడం జరుగుతుంది అన్నారు. ఓటు మీది సేవ మాది అని అన్నారు యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ కార్మిక సంఘం చైర్మన్ కొలిపాక నర్సయ్య, మోటం ఆశాలు, బంగ్లా రాజేశం, పోలుదాసరి రాజయ్య, మాజీ వార్డ్ మెంబర్ కొలిపాక సతీష్, మోటం శంకర్, కొలిపాక మొండయ్య, నర్సయ్య, గణవేనా నర్సయ్య చీకట్ల బీమరాజు పెద్దమ్మనగర్ మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రఘునాథపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం



**జనగామ జిల్లా/?రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 06:**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రఘునాథపల్లి ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ శ్రీమతి బొల్లం ఉమారాణి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం. పద్మజ, ఉపాధ్యాయులు పాఠశాల పనితీరు, విద్యార్థుల అభివృద్ధి అవసరాల గురించి చర్చించగా, సర్పంచ్ సానుకూలంగా స్పందించి పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లం రాజీవ్, సి.ఆర్.పి కనకయ్య, ఉపాధ్యాయులు జానకి, కవిత, విజయరాణి, కల్పన, అంగన్‌వాడీ టీచర్ రేణుక సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి..

**పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు..**
**పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం..**
**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు**

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని 13,14,15,16,17,18,32,33,34,35 మరియు 36వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పెద్దపల్లి పట్టణంలోని 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పాగాల శ్రీకాంత్, 14 మహమ్మద్ అస్లామ్ పర్వేజ్, 15వ వార్డు నెత్తెట్ల కుమార్ కొమురయ్య, 16వ వార్డు నాంసాని శ్రీనివాస్, 17వ వార్డు తోట ఫణీందర్ గుట్టు, 18వ వార్డు బూతగడ్డ సంపత్, 32వ వార్డు తీర్రి శ్రీలత రాజేందర్, 33వ వార్డు బూతగడ్డ స్వప్న సంపత్, 34వ వార్డు ఎం.డి.ఎ అష్రఫ్ షరీఫ్, 35వ వార్డు దేవనంది రమాదేవి, 36 వ వార్డు ముస్కాన్ నాజ్ నయ్యర్ గార్లను ఈ నెల ఫిబ్రవరి 11వ తేదీ బుధవారం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచాక పెద్దపల్లి పట్టణం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్ల రూపాయల నిధులను వెచ్చించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని గత పాలకులు అభివృద్ధి విషయంలో మొద్దు నిద్ర పోయారని విమర్శించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి సొంతింటి కళ నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, జీరో వడ్డీ రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం, సన్న వడ్ల బోనస్, రైతు రుణమాఫీ, 5 లక్షల ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపుదల, రైతు భరోసా మరియు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం విషయంలో విఫలం అయ్యారని మళ్ళీ ఎ మొహం పెట్టుకొని ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లను అడుగుతున్నారని విమర్శించారు. పెద్దపల్లి పట్టణంలో గత బి.ఆర్.ఎస్ పాలకులు నిలువు దోపిడీలకు పాల్పడ్డారని బి.ఆర్.ఎస్ పార్టీ వారి దోపిడీలను ప్రజలందరూ గమనిస్తున్నారని వారికి మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ ప్రజలు చైతన్యవంతులని బి.ఆర్.ఎస్ మరియు బీజేపీ పార్టీల వారికి ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, నూతన్ కోర్టు భవనం, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలకు ఆధునీకరణ, సిటీ స్కాన్, ఎం.ఆర్. ఐ మరియు తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్ల పాలనలో రూ.40 కోట్లతో సీసీ రోడ్లు, మురికి కాలువలు, మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో పాత వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్తగా వాటర్ ట్యాంక్, చందపల్లి డబుల్ బెడ్ రూం ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు చేస్తున్నామని తెలిపారు. రూ 62.50 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని, మరో 15 కోట్ల నిధులు మంజూరు చేయించానని తెలిపారు. వీటిని ప్రజల అవసరాలను గుర్తించి నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రూ 77.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆధునీకరణ కోసం రూ 7.5 కోట్లు కేటాయించినట్లు వివరించారు. క్రీడల కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాని ఇందులో భాగంగా వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఇండోర్ బ్యాడ్మింటన్ షటిల్ స్టేడియం ఏర్పాటుకు డి ఎం ఎఫ్ టీ నుండి రూ 2.5 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు పట్టణంలోని శివారు ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థులనే కౌన్సిలర్లుగా గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని ప్రజలను కోరారు. అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ బుధవారం రోజున జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి ..

**12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు నోటీసును ఎంపీడీవోకు అందజేసిన..తల్లాడ మండల కార్మికులు**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 తల్లాడ(అక్షరం న్యూస్)**
నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12న జరుగును దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి తల్లాడ మండల గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు సంఘసాని శ్రీ హరి అన్నారు.గురువారం సమ్మ నోటీసును ఎంపీడీవో శ్రీధర్ రాజుకు కార్మికులు అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను కార్మిక వర్గానికి మరణశాసనం లాంటిదిఅని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12న జరుగు సార్వత్రిక సమ్మెలో కార్మికుల అధిక సంఖ్యలు
పాల్గొనాలనిపిలుపునిచ్చారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శిరామలింగేశ్వరరావు మోహన్ రావు వారు మాట్లాడుతూ కాంటాక్ట్ వర్కర్స్ పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని వారికి 26వేల రూపాయలు ఇవ్వాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు వర్కర్స్ కార్మికులను రెగ్యులేషన్ చేయాలని ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని కార్మికులకు భద్రత సౌకర్యం కల్పించాలని డిమాండ్స్ తో ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను సంఘటిత అ సంఘటిత మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు కూడా అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.కె చాంద్, సురేందర్ రెడ్డి, వేలాద్రి, శ్రీకాంత్, బాబురావు ఎల్లారావు, శంకర్, లక్ష్మి, ధనమ్మ, శిరీష, రామకృష్ణ,ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ నేతలు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్ కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా 9వ డివిజన్‌లో మచ్చ విశ్వస్, 11వ డివిజన్ అభ్యర్థి చిలుక భారతి, 42వ డివిజన్‌లో జక్కుల పద్మ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన నేతలు... రామగుండం కార్పొరేషన్‌లో బీజేపీ అధికారంలో లేకున్నా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రూ.236 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో రామగుండం అసెంబ్లీ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర నాయకులు కాసిపేట శివాజీ, కొండపర్తి సంజీవ్, సోమరాపు లావణ్య, వడ్డేపల్లి కుమారస్వామి, ఉపేందర్, శ్రీనాథ్, సురేష్‌తో పాటు మహిళా కార్యకర్తలు హాజరయ్యారు.

# విద్యార్థులు పాఠశాలలో మద్యం తాగితే వార్త రాస్తావా..!

**ఉపాధ్యాయుడి వ్యాఖ్యలు వివాదాస్పదం**
**ఇందుర్తి ప్రభుత్వ పాఠశాల ఘటనపై ఎంఈఓ తనిఖీ**
**ఎంఈఓ ఎదుటే జర్నలిస్టుకు హెచ్చరికలు**

**కరీంనగర్/చిగురు మామిడి/ఫిబ్రవరి 06(అక్షరం న్యూస్)**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్న ఘటన తీవ్ర చర్చకు దారి తీసింది. గత రెండు రోజుల క్రితం పాఠశాల వేళల్లోనే కొందరు విద్యార్థులు మద్యం బాటిళ్లు తీసుకువచ్చి సేవించిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై అక్షరం దినపత్రికలో "ప్రభుత్వ పాఠశాలలో వైన్స్ కల్చర్?" అనే శీర్షికతో వార్త కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మండల విద్యాధికారిని (ఎంఈఓ) పావని పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.అయితే ఈ ఘటనపై వివరాలు తెలుసుకునేందుకు పాఠశాలకు వెళ్లిన సదరు విలేకరిపై అక్కడే పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎన్. పవన్ కుమార్ అనుచితంగా ప్రవర్తించడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. విద్యార్థులు మద్యం బాటిళ్లు తీసుకువచ్చి తాగితే నువ్వు ఎలా రాస్తావు? ఎందుకు రాస్తావు? అంటూ విషయాన్ని సమర్థించేలా మాట్లాడడంతో పాటు, విలేకరిని బెదిరించే ధోరణిలో ప్రవర్తించాడు. ఇప్పటివరకు పాఠశాలలో ఎలాంటి విచారణ జరగలేదని, "నీవల్ల ఏమవుతుందో చేసుకో... నీకు చేతనైంది రాసుకో" అంటూ మండల విద్యాధికారిని అక్కడే ఉండగానే వ్యాఖ్యానించడం పరిస్థితి తీవ్రతను మరింత పెంచింది. ఈ సంభాషణ సమయంలో గ్రామ సర్పంచ్, నరేందర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద (హెచ్ఎం) కూడా అక్కడే ఉండటం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మద్యం సేవించడం వంటి తీవ్రమైన అంశంపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, దానిని వెలుగులోకి తీసుకొచ్చిన విలేకరిపై ఉపాధ్యాయుడు దురుసుగా వ్యవహరించడం సరికాదని పలువురు విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలే మా గెలుపుకు నాంది!

**కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ల గెలుపుకు ప్రచారం నిర్వహించిన**
**తూము చౌదరి, కనుకుట్ల వెంకటరమణ, కనుకుంట్ల కుమార్ స్వామి, ముప్పాని నాగలక్ష్మి, .**

**భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 06/ అక్షరం న్యూస్ –:**
ఇంటింటికి తిరిగి ఓట్ల అభ్యర్థనడివిజన్ లోని ప్రతి గల్లీలో, ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకున్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ ఇంల్లు, గృహ జ్యోతి, చేయూత నెలవారి పింఛన్లు, ప్రతి ఇంటికి రేషన్ కార్డులు, వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో 10, 49, 57, కార్పొరేషన్ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, యాసారపు నరసింహారావు, బండా వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు అప్సర ఖాన్,అక్బర్,మతిన్, సంతులి సోమిరెడ్డి, జె బి మోహన్, సోమంతుల సత్యనారాయణ, వాసాల రాజు, రామ లక్ష్మణ్ రెడ్డి, నాగమణి, లక్ష్మి, కల్పన, శ్యామల, ఆసియా బేగం, శ్యామ్, ఇరుకల రామారావు, షేర్, నయీమ్, ఏఎస్ రత్నం, భాష బోయిన శాంతి, సప్పిడి పద్మ, స్వర్ణ, నల్లి రాజేశ్వరి, నగ్మా, దుర్గి లతా, బిక్షపతి గుంపుల మహేష్, బొడికల పుష్పలత, ఆరే రాణి, అరవింద్, కిరణ్, సందీప్, ఇమ్రాన్, సాయి, శోభన్, బండి రాంజీ, కొదమూరు సత్యనారాయణ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అన్నారుగూడెం గ్రామంలో ఐకెపి భవన స్థల పరిశీలించిన..సర్పంచ్, ఎంపీపీ, కార్యదర్శి..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6/ తల్లాడ (అక్షరం న్యూస్)**



తల్లాడ:మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో నూతన ఐకెపి భవన నిర్మాణానికై శుక్రవారం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్
స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు ఆధారంగా స్వయ నాయక సేవా సంఘాలు మండల పరిధిలోని అధికమవడంతో ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో కూడా పాలన సౌలభ్యం కోసం ఐకెపి సంఘాలను బలోపేతం చేయటం కొరకు ఐకెపి బిల్డింగులు మంజూరైన సంగతి తెలిసినదే. అందులో భాగంగా అన్నారుగూడెం గ్రామానికి ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ 10 లక్షలు వేచించి నిర్మిస్తున్నారు దీనిలో భాగంగా యొక్క గ్రామానికే మూడు ఐకెపి బిల్డింగులు మంజూరు కావడంతో సర్పంచ్ నేత్రత్వంలో స్థల పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, గ్రామ సెక్రెటరీ నిమ్మటూరి వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం గడ్డపై ఎగిరేది ఎర్ర జెండానే.

కార్పొరేషన్ అభివృద్ధికి సిపిఐనే దిక్సూచి.
అహంకారులకు కార్పొరేషన్ ఎన్నికలు గుణపాఠం కావాలి.
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
కూనంనేని రోడ్ షోలు, ప్రచార సభలకు అపూర్వ స్పందన.









**భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 6 / అక్షరం న్యూస్ – :**
కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 20, 57, 49, 10, 58. 59. 60 డివిజన్లలో నిర్వహించిన భారీ రోడ్ షోలు, బహిరంగ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కొత్తగూడెం అభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర చిరస్మరణీయమని, బడుగు బలహీన వర్గాల గొంతుకగా సీపీఐ ఎల్లప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేశారు. బస్తీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల నుంచి సంక్షేమ ఫలాల పంపినీవరకు వరకు ప్రతి అంశంపై తాము పోరాడుతామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అనివార్యమని పేర్కొన్నారు. గడిచిన రెండేళ్లలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెట్టేందుకు ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా, నిబద్ధత గల సిపిఐ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగినరీతిలో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం కాంట్రాక్టులు కాదని, సామాన్యుడి ముంగిటకు సంక్షేమ ఫలాలు చేరడం, కార్పొరేషన్ సమగ్రంగా అభివృద్ధి సాధించడమే నిజమైన విజయమని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమాల్లో జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, అభ్యర్థులు మూడ్ గణేష్, సహేరా మహమ్మద్, బోయిన విజయ్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ సల్మా, కొచ్చెర్ల రాకేష్ కాంత్, ఇమ్రాన్ మహమ్మద్, బేత అనంతలక్ష్మి, నాయకులు యూసుఫ్, తుమ్మ నర్సయ్య, పల్నాటి ప్రశాంత్, అస్మత్, జడల ప్రకాష్, అజీజ్, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.





**. రాజన్న సిరిసిల్ల జిల్లా (అక్షరంన్యూస్)**
ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తరువున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భీమేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఎంట్రీ--ఎగ్జిట్ మార్గాలు, క్యూలైన్లు మరియు ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనరల్, వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో దర్శనం జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.పట్టణంలోని ప్రధాన మార్గాల్లో రూట్ మ్యాప్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రహదారులు,పార్కింగ్ సదుపాయాలు,క్యూలైన్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఎస్పీ గారి వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, ఆలయ ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివసాయి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 'బాకీ కార్డు'ను బేరీజు వేసుకోండి: మాజీ మంత్రి హరీష్ రావు

**– బెల్లంపల్లి 34 వార్డుల్లో 'కారు' గుర్తును గెలిపించాలి**
**– బెల్లంపల్లిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ..**
**తరలివచ్చిన జనసందోహం**

**మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఫిబ్రవరి 6 /అక్షరం న్యూస్–**

తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

?ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని మరియు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన అమలుకాని హామీల లిలి'బాకీ కార్డు'లిలిను ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజా వ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పాలంటే రానున్న ఎన్నికల్లో బెల్లంపల్లిలోని 34 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తద్వారా కేసీఆర్ గారి నాయకత్వానికి మద్దతు తెలపాలని ఆయన కోరారు.మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, ఎన్నికల ఇన్‌ఛార్జులు నగేష్ ముదిరాజ్, రవీందర్ రెడ్డి, 34 వార్డుల అభ్యర్థులు, పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ సుదర్శన్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్, బీఆర్ఎస్వై నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్ మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కాపలా ఉన్నవారే కన్నం వేశారు...!

**రూ. 6 లక్షల విలువైన కాపర్ వైర్ స్వాధీనం**
**దొంగతనానికి పాల్పడ్డ సెక్యూరిటీ గార్డుల ముఠా అరెస్ట్.**



కూకట్ పల్లి ఫిబ్రవరి 06
విలాసాలకు అలవాటు పడి, రక్షణగా ఉండాల్సిన చోటే కన్నం వేసిన నలుగురు సెక్యూరిటీ గార్డులను కుకట్పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 6 లక్షల విలువైన 500 కిలోల కాపర్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీసులు ఈ కేసు వివరాలను వెల్లడించారు.కుకట్ పల్లి ఐడీఎల్ చెరువు సమీపంలోని మకుట తరంగ నిర్మాణ స్థలంలో ఈనెల 4వ తేదీన ఏడు బండిళ్ల కాపర్ ఆర్మర్డ్ కేబుల్స్ దొంగతనానికి గురయ్యాయి. సైట్ ఇంజినీర్ ఉల్లి కునాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.నిందితులను అస్సాం రాష్ట్రానికి చెందిన లఖింద్ర బోరువా, అనుపమ్ గోగోయ్, నీతు దాస్, నబజ్యోతి దాస్‌లుగా గుర్తించారు. వీరంతా నగరంలోని వివిధ ప్రాంతాల్లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారు. మద్యం, ధూమపానం వంటి దురలవాట్లకు బానిసలై, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ చోరీకి పాల్పడ్డారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే. నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం..

కరీంనగర్ ఫిబ్రవరి 07

దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు మరియు మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ పాలనను సాగిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గుమ్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన -- ప్రగతి బాట కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3.25 గంటలకు చేరుకోగా రాష్ట్ర మంత్రులు. శనసభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, మక్కన్ సింగ్, కవ్వంపల్లి సత్యనారాయణ, విజయ రమణారావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

అనంతరం బహిరంగ సభ వద్ద రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగు వెదిర గ్రామంలో నిర్మించనున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 5 కోట్లతో గంగాధర మండలం మధురానగర్ చేపట్టనున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ముఖ్యమంత్రి ప్రసంగంలోని ముఖ్యమైన పాయింట్స్.. కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అనేక ఏళ్ల నుంచి కరీంనగర్ నగరాన్ని పట్టిపీడిస్తున్న డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని. కరీంనగర్ వరంగల్ నగరాలకు మధ్య డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అదేవిధంగా కరీంనగర్ రింగ్ రోడ్డు మంజూరు చేస్తామని తద్వారా కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి జరుగుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ తో పాటు వరంగల్ నగరాలను జంట నగరాలు అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. కరీంనగర్ గడ్డ నుంచే మలిదశ ఉద్యమం ప్రారంభమై తెలంగాణ రాష్ట్ర సాధనకు దోహదపడిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లక్షల సంఖ్యలో ఇళ్లను లబ్ధిదారులకు అందించిందని, ఉచిత విద్యుత్ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంట్ వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని



చెప్పారు. రాష్ట్రంలో రైతులు విద్యార్థులు నిరుద్యోగులు మహిళల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని పేర్కొన్నారు
వచ్చే విద్యాసంవత్సరం నుండి లా, ఎల్ఎల్ఎం, ఇంజినీరింగ్ కళాశాలలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు బీమా పంపిణీ చేశామని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సమ్మక్క--సారలమ్మ జాతరలో సైతం మహిళలకు ఉచిత రవాణా కల్పించడం జరిగిందని తెలిపారు. ఉచిత రవాణా ద్వారా ప్రతి మహిళకు నెలకు దాదాపు రూ.4 వేల వరకు ఆదా అవుతుందని, ఇప్పటి వరకు దాదాపు రూ.9 వేల కోట్లను ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. మహిళా స్వయం ఉపాధి సంఘాలకు జీరో వడ్డీ రుణాలుగా రూ.27 వేల కోట్లు మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని. వారిని అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు 1000 అద్దె బస్సులను కేటాయించామని వాటికి యజమానులు మహిళా లేనని స్పష్టం చేశారు. ఆదాని అంబానీలకు దీటుగా మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. వారికి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యతలు అప్పగించామని చెప్పారు. జగిత్యాలలో రోడ్డు విస్తరణ, యంగ్ ఇండియా స్కూల్ కొరకు స్థలాల్ని కేటాయిస్తామని, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.150 కోట్లు కేటాయించామని, ఆ అభివృద్ధి పనులు నడుస్తున్నాయని చెప్పారు. ధర్మపురి, కొండగట్టు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, అటవీ ప్రాంతాలను ఎకో టూరిజంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని బాసర నుండి భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఆయా ప్రాంతాలను టూరిజం డెవలప్మెంట్ కింద తీసుకుని అభివృద్ధి చేస్తామని. పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కరీంనగర్ డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, కరీంనగర్ వరంగల్ జిల్లాలను జంట నగరాలుగా తీర్చిదిద్దేలా రింగ్ రోడ్డు ఏర్పాటు చేసి ఆ జిల్లాల మధ్యలో డంప్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో చివరగా 2676 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.110 కోట్ల 10 లక్షల 12 వేల రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఓటి కెనాల్స్ ఏర్పాటు జరిగిందని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు భూసేకరణకు మిగిలిన నిధులను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. తద్వారా కొండగట్టు ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. నారాయణపూర్ రిజర్వాయర్ పనులను ప్రభుత్వం సత్వరమే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా చొప్పదండి నియోజకవర్గంలో సాగునీటి బాధ తీరుతుందని, చొప్పదండి సస్యశ్యామలంగా మారుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు. అదేవిధంగా చొప్పదండి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చొప్పదండి నియోజకవర్గానికి ఏటిసి డిగ్రీ కాలేజ్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.


రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ధర్మపురి కొండగట్టు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి యంగ్ ఇండియా మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సాగునీరు, విద్య, వైద్య రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజాపాలన -- ప్రగతి బాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమ లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత సన్నబియ్యం వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు . టిఎస్పీఎస్సీ ద్వారా దాదాపు 70 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు . ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని . కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని, రైతులు, నేత కార్మికుల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు. పెండింగ్ అభివృద్ధి పనులను ప్రాధాన్యతనుబట్టి పూర్తి చేస్తామని తెలిపారు.


# 21వ వార్డులో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

- **ఇంటింటా తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకుంటున్న చైర్మన్ అభ్యర్థి నూగిళ్ల మల్లయ్య**

పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 6 అక్షరం న్యూస్;

పెద్దపల్లి పట్టణంలోని 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న నూగిళ్ల మల్లయ్య ఎన్నికల ప్రచారంలో జోరు చూపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులతో కలిసి ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముందుగానే ప్రకటించడంతో ఈ వార్డులో రాజకీయ ఆసక్తి మరింత పెరిగింది. తాను గెలుపొందితే కౌన్సిలర్‌గా మాత్రమే కాకుండా మున్సిపల్ చైర్మన్‌గా





పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూగిళ్ల మల్లయ్య ప్రజలకు హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని ప్రచారంలో వివరించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మంత్రి శ్రీధర్ బాబు అండదండలతో ఈ ప్రాంతాన్ని మరింత ప్రగతి బాటలో నడిపిస్తానని చెబుతూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడుతోందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

- **కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తాళ్ల కళ్యాణ్**

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలని అందిస్తున్న మహోన్నతమైన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తాళ్ల కళ్యాణ్ అన్నారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని చూసి ముఖ్యంగా వారు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు అంతేకాకుండా పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పేద ప్రజల ఆశాజ్యోతి నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే చింతకుంట



విజయరమణారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ పెద్దపెల్లి నియోజకవర్గాన్ని విజయపతంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు పెద్దపెల్లి ప్రజల చిరకాల కోరిక బస్ డిపో, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత సన్న బియ్యం, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే తపనతో ఐటిఐ మరియు కాలేజ్ గ్రౌండ్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేటువంటి ప్రతి సంక్షేమ పథకం ప్రతి పేదవాడికి ఇంటింటికి చేరేలా నిరంతర కృషివలుడు ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు కావున పెద్దపెల్లి పట్టణ ప్రజలందరూ ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఆలోచించి రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠంపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా కాంగ్రెస్ పార్టీ సైనికులందరూ పార్టీ గెలిపే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేయాలన్నారు నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే విజ్జన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అహర్నిశలు కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు

# ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ ప్రచార హోరు

- **ఇంటింటా తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకుంటున్న కల్పన--రమేష్**

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 6 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల కల్పన--రమేష్ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలిసి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి, మరోసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే





వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు సహకారంతో ఎనిమిదో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని ఓటర్లకు భరోసా కల్పిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని కాల్వ శ్రీరాంపూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ మేకల జనార్దన్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి ఉత్సాహం నింపుతున్నారు. ఇంటింటి ప్రచారంతో కాంగ్రెస్ అభ్యర్థి కల్పన--రమేష్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ సీపీ





జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్), ఫిబ్రవరి06: రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు రికార్డు రూం. రిసెప్షన్ సెంటర్, స్టేషన్ రైటర్ రూం. ఇతర విభాగాలను తనిఖీ చేసి, వాటిని తగిన విధంగా సంరక్షించ కోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరాల రేటు, రోడ్డు ప్రమాదాలు, చోరీ కేసులతో పాటు నమోదైన కేసుల పురోగతిపై సమీక్షించారు. ప్రధానంగా ప్రస్తుతం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల పరిసర ప్రాం తాలలో పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అటవీ శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకొని తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనాపూర్ఏసీపీ భీం శర్మ, సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రెండవ వార్డులో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థి రెండ్ల రమ్య నాగరాజు



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు శాంతినగర్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థి రెండ్ల రమ్య నాగరాజు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. కార్యకర్తలు, అనుచరులతో కలిసి ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో మంచి స్పందన వ్యక్తమవుతోందని, రెండవ వార్డులో తమ అభ్యర్థికి అనుకూల వాతావరణం నెలకొందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలల మూసివేత సరికాదు

- **బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్**



రాజన్న సిరిసిల్ల/ ఫిబ్రవరి -6 (అక్షరం న్యూస్):

బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలల మూసివేత సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 20 నుండి 60 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలు అధికముగా ఉన్నందున 40 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇద్దరు ఉపాధ్యాయులను, 60 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ముగ్గురూ ఉపాధ్యాయులను కేటాయించే విధముగా హేతుబద్ధీకరణ జీవో నెంబర్ 25ను సవరించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరికీ అందుబాటులో ఉండాల్సిన విద్యను అందని ద్రాక్షగా మారుస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లకు ప్రధానోపాధ్యాయుని పోస్టును మరియు తరగతి వారీగా ఉపాధ్యాయుడిని నియామకం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం, జిల్లా అధ్యక్షులు పులి రాంగోపాల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణ హరి, వనపర్తి మల్లేశం, రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




జఫర్ గడ్,ఫిబ్రవరి06, అక్షరం న్యూస్:

లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ జఫర్గడ్ ఆధ్వర్యంలో జఫర్గడ్ మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలోని హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ లయన్స్ రేవూరి రమణారెడ్డి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సహాయంతో బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని ప్రెసిడెంట్ పూర్ణచందర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ కనపరిచే విధంగా స్టేట్ ర్యాంకుల్లో మంచి ఫలితాలు సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ సీతారామయ్య, లయన్స్ క్లబ్ సెక్రటరీ యుగంధర్,సభ్యులు కూరపాటి రాజు,మాదా శ్రీధర్,బైరి వెంకటేశ్వర్లు కర్క నరసింహారెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు ఓటర్లకు ఇబ్బందులు

# లేకుండా జరపడానికి సిబ్బంది కృషి చేయాలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఫిబ్రవరి 11 న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిశీచడానికి పోలింగ్ సిబ్బంది సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. ఎన్ టి పి సి , పి టి ఎస్ కాకతీయ కళ్యాణ మండపంలో ప్రిసైడింగ్ అధికారులకు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లు , అభ్యర్థులు, ఏజెంట్లు , సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ పోలింగ్ సాఫీగా జరిగేలా ప్రిసైడింగ్ అధికారులు చూడాలని అన్నారు.






పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు ఇతర సహాయక సిబ్బంది కూడా ఉంటారని అన్నారు. ఓటరు ఒరిజినల్ గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతనే ఓటు వేయడానికి అనుమతించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు కేడం శ్రీనివాస్ , జె. శ్రీనివాస్ లు పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ అరాచక పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి

- **కారు గుర్తు కు ఓటు వేసి బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి**
- **మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం లో నడుస్తోంది ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రౌడీ పాలన...రామగుండం లో సాగుతున్న అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం 8వ కాలనీ 14,17, 19, వ డివిజన్ లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు టి.బి.జి.కె.ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి తో కలసి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఎన్నికల్లో పోటీ పడి గెలువలేక దొంగదారుల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను భయ భ్రాంతులకు గురి చేసి పోలీసులతో కేసులు పెడుతామని బెదిరింపులకు చెస్తు విత్ డ్రాలు చేయుంచి గెలిచానని సంబరపడుతున్నడని ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చేప్పేందుకు సిద్దంగా ఉన్నరన్నారు. గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గం లో జరిగింది విధ్వంసం ప్రశ్నీస్తే కేసులు ఎదిరిస్తే బెదిరింపులేనని ఇక్కడ జరిగింది ఎమిలేదన్నారు. రామగుండం లో అభివృద్ధి పేరిట జరుగుతున్నది విధ్వంసం ... రాత్రి పూట దొంగలాగా మైసమ్మ దేవాలయాలు దుకణాలు కుల్చడం ఇక్కడ నిత్యం జరుగుతుందన్నారు.



రామగుండం లో నియంత పాలన పోవాలంటే బీ.ఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలగా వ్యవహరిస్తూ ఎన్నికల్లో గెలువలేక బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీసులతో బెదిరింపులు చేస్తూ విత్ డ్రాలు చేయుంచారన్నారు చిరు వ్యాపారుల దుకణాలును కుల్చి వారిని రోడ్డుపై పడేశాన్నారు. ప్రశ్నీస్తే కేసులు నీలదిస్తే దాడులు చేయడం ఇక్కడ జరుగుతుందన్నారు.అబద్దాలకు మట్టసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రేవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగెందుకు వస్తే వాళ్లను నీలదీయాలన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు రవి నాయక్ మేడి వనిత సదానందం దాసరి భాగ్యలక్ష్మి బాలరాజ్ నాయకులు అయులి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 8న అరుణ హోమం -- ఘనంగా నిర్వహించనున్న ఆలయ కమిటీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామిజీ ఆశీస్సులతో భక్తాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఫిబ్రవరి 8, 2026 (ఆదివారం) ఉదయం 7 గంటల నుంచి అరుణ హోమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా భక్తుల సర్వతోముఖాభివృద్ధి, కుటుంబ సుఖశాంతులు, ఉద్యోగ--వ్యాపార అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వాగతం--సన్మానం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎన్టిపిసి రామగుండం, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆయుధ హోమం ద్వారా సమస్త లోకాలకు శుభం చేకూరాలని, ప్రజల జీవితాల్లో సకల సౌభాగ్యాలు కలగాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## 16, 17న ఒరిస్సా పూరీలో ఆర్ జె పి సి సమావేశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్న ఎన్టిపిసి రీజనల్ జాయింట్ పెర్ఫార్మన్స్ కమిటీ సమావేశం ఈనెల 16 17 వ తేదీలలో ఒరిస్సా లోని పూరీలో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాలకు రామగుండం ఎన్ టి పి స గుర్తింపు యూనియన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎన్ సాగర్ రాజు హాజరవుతున్నారు. ఎన్ టి పి స సదరం రీజియన్ లోని రామగుండం తల్చరు కుడిగి సింహాద్రి వెన్నూరు హెడ్ క్వార్టర్స్ నుంచి గుర్తింపు యూనియన్ ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు ఈ సమావేశంలో కార్మికులు యాజమాన్యం సమన్వయంతో ఉత్పత్తి ఉత్పతకత అంశంపై చర్చిస్తారు.

## కరాటే ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది

- **ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య**



కాల్వశ్రీరాంపూర్/ ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్:కరాటే ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆయన పిల్లలకు కరాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు. ప్రముఖ కరాటే మాస్టర్ సదానందం పిల్లలకు శిక్షణనిస్తున్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ కరాటే వల్ల పిల్లలు తమను తాము రక్షించుకోవడమే కాకుండా దేహదారుఢ్యం, క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సమయస్ఫూర్తి పెంపొందుతుందన్నారు. పాఠశాల పిల్లలకు చదువుతోపాటు సత్ప్రవర్తన, క్రమశిక్షణ, వివిధ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివించాలని ఆయన కోరారు. అనంతరం కరాటే మాస్టర్ సదానందం మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతులుగా తయారవుతారని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ప్రత్యేక చొరవ తీసుకొని పిల్లలకు కరాటే నేర్పిస్తున్నారన్నారు. తర్వాత ఆయన పిల్లలకు కరాటే బేసిక్స్ నేర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, కరాటే మాస్టర్ సదానందం, ఉపాధ్యాయినులు ఎడ్ల స్రవంతి, సుప్రియ, స్పెషల్ వర్కర్ విజయలక్ష్మి, తల్లిదండ్రులు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభ్యర్థుల గెలుపు కోసం రామగుండంలో కార్నర్ మీటింగ్ చేసిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 25, 26, 27, 28, 29, 30 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలతో కలిసి లింగపూర్, విలేజ్ రామగుండం, రైల్వే స్టేషన్, రామగుండం ప్రాంతాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు పాల్గొన్నారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ---

కాంగ్రెస్ పార్టీ పాలనలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని, ప్రజా సమస్యలపై స్పష్టమైన దృష్టితో పనిచేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రామగుండం అభివృద్ధికి గతంలో చేసిన పనులను గుర్తు చేస్తూ, రాబోయే రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ప్రజల నుండి లభిస్తున్న విశేష స్పందన కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకాన్ని స్పష్టంగా చూపిస్తోందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధి బాటలో రామగుండాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



## ఎన్నికల వేళ బి.ఆర్.ఎస్‌కు షాక్...

- **కాంగ్రెస్‌లోకి మాజీ కౌన్సిలర్ పెద్ది గీతాంజలి వెంకటేష్**



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 6 అక్షరం న్యూస్;

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బి.ఆర్.ఎస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బి.ఆర్.ఎస్ మాజీ కౌన్సిలర్ పెద్ది గీతాంజలి వెంకటేష్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నర్ల నాగభూషణ్‌తో పాటు పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు కూడా కాంగ్రెస్ గూటికి చేరారు.వారందరికీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.కొత్తగా చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పట్టణాభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.వార్డు స్థాయిలో కాంగ్రెస్ బలం పెరుగుతుండటంతో ఎన్నికల వేళ బి.ఆర్.ఎస్ శ్రేణుల్లో కలవరం నెలకొందన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మల్కాపూర్ శ్రీనగర్ కాలనీ ప్రశాంత్ నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి రహీం ముమ్మర ప్రచారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ రహీం శుక్రవారం మల్కాపూర్ శ్రీనగర్ కాలనీ ప్రశాంత్ నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలతో పెద్ద ఎత్తున ఆయన ప్రచారం కొనసాగింది. ప్రతి ఇంటికి వెళ్లి ఈ డివిజన్ అభివృద్ధికి పాటుపడతానని తనకు సహకరించాయి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి డివిజన్లో కాలువలు రోడ్లు వీధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఆయనతోపాటు కాలనీవాసులు పార్టీ నాయకులు ఓలాపు రాజయ్య అబ్దుల్లా అనిల్ సలీం శ్రీనివాస్, రెడ్డి, వెంకటేశ్వర్లు విజయనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న వలసలు..



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీలో దాదాపు అన్ని డివిజన్ల నుంచి వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఒకటో డివిజన్ నుంచి విజయగిరి రాము టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీకి ఆకర్షితులై చేరుతున్నామని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు రెబల్గా పోటీ చేస్తున్న పలువురు మద్దతుగా పోటీ నుంచి విరమించుకున్నారు. ఒకటో డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఈసారి ఎన్నికల్లో పెద్ద సంచలనంగా మారింది. ఎన్ టి పి సిపిరియా నుంచి దాసరి ఆనంద్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం..

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6( అక్షరం న్యూస్)

సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ష్ట్రజూ://ఱజూతీ.వశ్రీఖఅస్త్రుఖఱ.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 30వార్డులో ప్రత్యర్థులకు శిరీ"షాక్..

- **ఏదులాపురంలో ముగిసిన విపక్షాల కథ.. కాంగ్రెస్‌లోకి క్యూ..**
- **మంత్రి పొంగులేటి సమక్షంలో 'చేయి' కలిపిన తప్పెట్ల గిడ్డన్ (మున్నా)**
- **బీఆర్ఎస్, సిపిఐ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి 40 కుటుంబాలు..**
- **శిరీషా రెడ్డి దూకుడుతో ప్రతిపక్షాలకు ముచ్చెమటలు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)

ఖమ్మం : ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో అప్పుడే ఫలితం తేలిపోయిందా? అంటే అవుననే అంటున్నాయి 30వ వార్డు రాజకీయ పరిణామాలు. కాంగ్రెస్ అభ్యర్థిని కొట్టం శిరీషా రెడ్డి ప్రత్యర్థులకు ఊహించని విధంగా "షాక్" ఇచ్చారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ప్రతిపక్ష పార్టీలను ఖాళీ చేస్తూ, వార్డులో తన విజయకేతనాన్ని ఖాయం చేసుకుంటున్నారు.

### మంత్రి సమక్షంలో భారీ చేరికలు..

శుక్రవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం కీలక రాజకీయ మార్పుకు వేదికైంది. బీఆర్ఎస్ కీలక నేత తప్పెట్ల గిడ్డన్ (మున్నా) ఆధ్వర్యంలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, సుమారు 40 కుటుంబాలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. స్వయంగా మంత్రి పొంగులేటి వారికి కండువాలు కప్పి ఆహ్వానించడంతో వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

### గెలుపు ముంగిట శిరీషా రెడ్డి

ఒకేసారి 40 కుటుంబాలు పార్టీలో చేరడంతో 30వ వార్డులో విపక్షాలు డీలా పడ్డాయి. అభ్యర్థిని శిరీషా రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుండటంతో ప్రత్యర్థులకు పాలుపోని పరిస్థితి నెలకొంది. "అభివృద్ధికి ఆకర్షితులయ్యే తాము కాంగ్రెస్‌లో చేరుతున్నామని, శిరీషా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని" ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టం శిరీషా రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగు రంగుల కండువాల 'సొల్లు పురాణం' నమ్మొద్దు!

- **పదేళ్లు పాలించి 'పట్టా' ఇవ్వని దొరలు.. ఇప్పుడు ఓట్ల కోసం వస్తారా?**
- **అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే..**
- **ప్రతిపక్షాల మాయమాటలపై మంత్రి పొంగులేటి నిప్పులు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)





పాల్వంచ : "ఎన్నికలు రాగానే చుట్టాల్లా వస్తారు.. రంగు రంగుల కండువాలు మార్చి మాయమాటలు చెబుతారు.. పదేళ్లు అధికారంలో ఉండి పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేని ఆ 'దొర'లు, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల వైఫల్యాలను ఎండగడుతూ వ్యాఖ్యలు చేశారు.

### కత్తి ఒకరికిచ్చి.. యుద్ధం చేయమంటే కుదురుతుందా?

"రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రిగా మీ శీనన్న మీ వారు. కత్తి ఒకరి చేతికి ఇచ్చి, యుద్ధం నన్ను చేయమంటే నేను చేయలేను. ప్రభుత్వం మనదైనప్పుడే అభివృద్ధి సాధ్యం. ఓట్ల కోసం వచ్చే రకరకాల వ్యక్తుల 'సొల్లు పురాణం' నమ్మకండి. అధికారం లేని వారికి ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది. హస్తం గుర్తును గెలిపిస్తేనే మీ సమస్యలు తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను.





### పదేళ్ల అన్యాయానికి చరమగీతం పాడుదాం..

"పదేళ్లుగా నా పేద చెల్లెమ్మలు ఇందిరమ్మ ఇళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు. ఆనాడు పట్టించుకోని వారు, నేడు మీ ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన బ్రిడ్జిలు, అస్తవ్యస్తమైన రోడ్లే వారి అసమర్థతకు సాక్ష్యం. సర్వే నంబర్ 727 భూ సమస్యను ఏళ్ల తరబడి ఎందుకు గాలికొదిలేశారు? మీ ఇంటి పెద్ద కొడుకుగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, సాగులో ఉన్న ప్రతి నిరుపేదకు పట్టా ఇచ్చే బాధ్యత నాది."


### మాయ మాటలకి కాలం చెల్లింది..

"రంగులు మార్చే నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. 25 ఏళ్లుగా ఎన్నికల్లేక వెనుకబడ్డ పాల్వంచకు నిధుల ప్రవాహం రావాలన్నా, ఇళ్ల పట్టాలు అందాలన్నా కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షమైన సీపీఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

# సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి..

- **ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..**
- **సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడా సౌకర్యాలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి..**
- **సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు, నిర్వహణకు పక్కా ప్రణాళిక..**
- **ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలోని టేబుల్ టెన్నిస్ హాల్ ను పరిశీలించి, సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను తనిఖీ చేసిన కలెక్టర్..**







ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాను క్రీడారంగం నందు ముందంజలో నిలిపేందుకు సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటవుతున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్, వివిధ రకాల క్రీడ వసతులను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి స్టేడియంలో 50 లక్షలతో వ్యయంతో నూతనంగా నిర్మించిన టేబుల్ టెన్నిస్ హాల్ ను సందర్శించి, సమకూర్చిన క్రీడా సౌకర్యాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునికంగా ఏర్పాటు చేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పనుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, కలెక్టర్ పలు సూచనలు చేశారు. ట్రాక్ లెవెల్ ఫెన్సింగ్, బాండింగ్, లైన్ మార్కింగ్, ఐఎస్ఓ నిబంధనల ప్రకారం పనులు, వర్షపునీరు నిల్వ ఉండకుండా వన్ సైడ్ కార్పోచాంబర్స్, సరిపడా వెలుతురు ఉండే విధంగా హైమాస్ లైట్లు అమర్చాలని, స్టేడియంలో పచ్చదనం పెంచేందుకు విస్తరించి పెరిగే పోగాడ మొక్కలను నాటాలని, స్టేడియం చెక్కు చెదరకుండా నిర్మాణ పనులు ఎక్కడా నాణ్యత లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూయువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఆధునిక క్రీడా వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేసి, జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పూర్తైతే జిల్లాలోని క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు.స్టేడియంలో అందుబాటులో ఉన్న టేబుల్ టెన్నిస్ హాల్, రన్నింగ్ ట్రాక్, ఇతర క్రీడా సదుపాయాలను యువత, విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నిర్మాణంతో పాటు నిర్వహణ కూడా కీలకమని పేర్కొంటూ, సింథటిక్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక రూపొందించి దీర్ఘకాలం క్రీడాకారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, ఖమ్మం యువత క్రీడా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా అన్ని విధాలా సహకారం అందిస్తామని, భవిష్యత్తులో జిల్లా నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో క్రీడలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం సైతం క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ అనేక మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నమని, గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.సర్దార్ పటేల్ స్టేడియం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలని అధికారులకు సూచించారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు కృషి చిత్తశుద్ధితో చేస్తామని అన్నారు.క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ అన్నారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, మున్సిపల్ ఎస్ఈ రంజిత్, ఈఈ కృష్ణలాల్, డిఈ నవీన్, మునిసిపల్ ఉద్యానవన అధికారిణి రాధిక, క్రీడాకారులు, కోచ్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉంది...

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ..
- వైరా మున్సిపాలిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది..
- మాయ మాటలు నమ్మి మోసపోకండి ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 వైరా ( అక్షరం న్యూస్).

వైరా మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తదితర ముఖ్య నాయకులతో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని1.వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోర్ శ్రీకాంత్ .2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థని బత్తుల గీత 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉండ్రు వరలక్ష్మి 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రాంపూడి రాజ్యలక్ష్మి 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాచబంటి బలరామయ్య. విజయాన్ని కాంక్షిస్తూ వార్డులలో ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు జననీరాజనాలు పలకడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకేనని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పష్టం చేశారు. ప్రచారంలో భారీ స్థాయిలో మహిళ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుచరులతో భారీ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ప్రజా సమస్యలను విస్మరించి ఫామ్ హౌస్ కే పరిమితమైన ముఖ్యమంత్రి కెసిఆర్ ను



ప్రజలు తగిన బుద్ధి చెప్పి గద్దె దించారని ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని ఇందిరమ్మ ఇల్లు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేస్తూ ఆర్థిక భారం ఎక్కువైనా కానీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వస్తుందని వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని ఎవరు ఆపలేరని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అండదండలు ఎల్లవేళలా ఉంటాయని . ప్రతిపక్ష పార్టీల ప్రచారాలలో స్పందినే కరువైందని ప్రజలు ఎారిని ఛీదరించుకుంటున్నారని



ఇలాంటి ప్రజా ప్రభుత్వం పై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని 200 కోట్ల రూపాయల ఖర్చుతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్కు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే వైరా రింగ్ రోడ్డు సెంటర్లో రోడ్డు పక్కన చిరు వ్యాపారుల పొట్టలు కొట్టి షాపులను కూల్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని షాపులు కూలగొట్టి వైరా రింగ్ రోడ్డు సెంటర్ ను అద్వానంగా మార్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని ఏ ముఖం పెట్టుకుని మున్సిపల్ ఎన్నికలలో ఓట్లు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించారని గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసినట్టు ఆధారాలు చూపిస్తే ముక్కు నేలకు రాస్తానని ఆయన బహిరంగ సవాల్ విసిరారు.. మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలన్న పేద బడుగు బలహీనవర్గాలను అభివృద్ధి చేయాలన్నది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రామదాసు నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్. పట్టణ అధ్యక్షుడు సీతారాములు మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డివైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,యువజన విభాగం అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్ ,డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు , పల్లపు కొండలు. బత్తుల శ్రీను వీరంశెట్టి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



# నగర పాలక సంస్థ విధులను పకడ్బందీగా నిర్వహించాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..
- నగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ ప్రణాళిక తయారు చేయాలి..
- చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ ఏర్పాటు...
- సిసి రోడ్ల, డ్రైయిన్ లను 100 శాతం గ్రౌండ్ చేయాలి..
- ఆస్తి పన్ను చెల్లించని భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు..
- 4 వారాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి..
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పనితీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)

నగరపాలక సంస్థ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశం మందిరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పని తీరుపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కారణంగా కొంత మేర మంచి ఫలితాలు వచ్చాయని, మరొకసారి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలన్నారు. చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. చెత్త వాహనాల మూవ్ మెంట్ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. వాహనాలకు అవసరమైన మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించాలని, పారిశుధ్య కార్మికుల హాజరు నమోదులో ఎఫ్.ఆర్.ఎస్. విధానం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా నగరంలో కనీసం 1000 ఓపెన్ ప్లాట్ లను గుర్తించి అక్కడ పిచ్చి మొక్కలు తొలగించాలని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో మీడియన్ లను రెగ్యులర్ గా క్లీన్ చేయాలని, డస్ట్ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో బ్రిడ్జి మీద ప్రచార హోర్డింగులు, పోస్టర్ లు అనుమతి లేకుండా పెట్టడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా ఉన్న హోర్డింగులు, పోస్టర్లను తొలగించాలని, మరొకసారి అనుమతి లేకుండా పబ్లిక్ ప్రదేశాలలో పోస్టర్లు అతికిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థలో నూతనంగా కొనుగోలు చేస్తున్న 4 వాహనాలు త్వరగా డెలివరి వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో ప్రధాన రోడ్లలో డస్ట్ ఇబ్బంది లేకుండా, పేవ్ మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో మంజూరైన సిసి రోడ్ల, డ్రైయిన్ లను పూర్తి స్థాయిలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సిసి రోడ్ల నిర్మాణం త్వరగా నాణ్యతతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనుల పర్యవేక్షణకు డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఎఫ్.ఎస్.టీ.పి. మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. అభివృద్ధి పనులలో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని, పనుల పురోగతిపై ప్రతివారం నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మార్చి మొదటి వారం నాటికి ఫుట్ పాత్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్ను వసూలు కేవలం 32 శాతం మాత్రమే ఉందని, నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఆస్తి పన్ను చెల్లించకపోతే వెంటనే సంబంధిత భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. నగరంలో డిఫాల్టర్ లను గుర్తించి వారికి వాటర్ సప్లై కట్ చేయాలని, ఇండ్లను, భవనాలను సీజ్ చేయాలని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఈ కార్యక్రమం అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాణిజ్య సముదాయాల ఆస్తిపన్ను వసూలు కూడా 33 శాతం మాత్రమే ఉందని, పన్ను కట్టని వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్సులు వెంటనే రద్దుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీకి పన్ను కట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని, పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు.మీడియన్ మీద మొక్కలకు డ్రిప్ పైప్ లైన్ ద్వారా వాటర్ అందించాలని, పార్కులలో పచ్చదనం



మెయింటైన్ చేసేందుకు వాటరింగ్ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. నగరంలో నూతనంగా వేస్తున్న ఫుట్ పాత్ ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, ఫుట్ పాత్ లపై ఎటువంటి ర్యాంప్ నిర్మాణాలకు కూడా అనుమతించవద్దన్నారు.రోడ్డు విస్తరణ జరిగే చోట తప్పనిసరిగా పేవ్ మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. వాయు కాలుష్యానికి ముఖ్య కారణం రోడ్డు మీద ఉండే డస్ట్ కారణంగా ఉంటుందని, దీని నివారణకు మనవంతు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. నగరానికి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మోటార్ లలో అవసరమైన మరమ్మత్తులు చేస్తే విద్యుత్ బిల్లులు తగ్గుతాయని, ఈ పనులను 3 వారాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.నగరంలో ఎస్.టి.పి. ల నిర్మాణానికి అవసరమైన భూములు ఫిబ్రవరి 15 నాటికి అప్పగిస్తామన్నారు. నగరంలో పెండింగ్ ఉన్న 1.6 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను అదనపు లేబర్ పెట్టి 4 వారాల్లో పూర్తి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద నగరంలో ఉన్న కుక్కలను నగరానికి దూరంగా షెల్టర్ ఏర్పాటు చేసి తరలించాలని అన్నారు. నగరంలో వీధి కుక్కలకు ఎవరు ఫీడ్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కుక్కలకు అన్నం పెట్టడం వలన అలవాటుగా మారి, అన్నం దొరకని రోజు అవి దాడులకు పాల్పడుతున్నాయని, ఈ అంశం ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో ఎక్కడా డార్క్ ఏరియా ఉండకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సహాయ మునిసిపల్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు విప్పలమడక సర్పంచ్ ఎంపిక...

- ఉత్తర్వులు మంజూరు చేసిన డిపిఓ

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ వైరా ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)



హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ భవన్ లో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహిళా గ్రామ పంచాయితీ సర్పంచ్ల శిక్షణా తరగతులకు వైరా మండలంలోని విప్పలమడక గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణిని జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఎంపిక చేశారు. ప్రతి జిల్లా నుంచి నలుగురు మహిళా సర్పంచులను ఈ శిక్షణా తరగతులకు ఆహ్వానం అందిస్తున్నారు. అందులో భాగంగా గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న విప్పలమడక సర్పంచిని ఈ శిక్షణ తరగతులు కు ఎంపిక చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక పాలనలో మహిళా సాధికారత అనే అంశంపై ఐదు రోజులపాటు శిక్షణను ఇవ్వనున్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం మండలంలోని జీకే బంజర సర్పంచ్ ఎం.జ్యోతి, చింతగుర్తి టీ.ప్రియాంక, కొణిజర్ల మండలం మేకాలకుంట గ్రామ సర్పంచ్ బి.అనితలను ఈ తరగతులకు ఎంపిక చేశారు.

## ఎన్టిపిసి టౌన్షిప్ లో బిజెపి అభ్యర్థి ముమ్మర ప్రచారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఈనెల 12న జరిగే మున్సిపల్ ఎన్నికల సమరంలో పాల్గొంటున్న 24వ డివిజన్ బిజెపి అభ్యర్థి చల్ల మౌనిక రెడ్డి ప్రచారం ముమ్మరం చేశారు. టౌన్షిప్ లోని ఇల్లు తిరుగుతూ బిజెపి కార్యకర్తలు ఎన్ టి పి సి ఉద్యోగులు కలిసి ఓటును అభ్యర్థించారు. పార్టీలకతీతంగా అందరికీ పనిచేస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. టెంపరరీ టౌన్షిప్ లో కూడా ఆమె ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు చల్లా సత్యనారాయణ రెడ్డి సాగర్ రాజు భాస్కర్ రెడ్డి బాలయ్య పోగుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం ప్రాథమిక పాఠశాలలో డోనర్స గ్రాటిట్యూడ్ డే....



పాఠశాలకు పెద్ద ఎత్తున విరాళాలు అందజేత...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)

ప్రాథమిక పాఠశాల మల్లారం నందు డోనర్స్ గ్రాటిట్యూడ్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో శ్రీధర్ రాజు ముఖ్య అతిథులుగా, ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మల్లారం గ్రామ సర్పంచ్ కటికి. కిరణ్ కుమార్ తల్లాడ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి పాల్గొని ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధికి అవసరమైన కంప్యూటర్స్, ప్రింటర్, బెల్స్, బ్యాడ్జెస్, స్పోర్ట్స్ యూనిఫామ్, రిఫ్రిజిరేటర్, స్కూల్ అభివృద్ధి కోసం డబ్బులను అందించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు. పాఠశాల అభివృద్ధికి, సమాజాభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించవలసినదిగా కోరారు. అదే విధంగా గ్రామంలోని దాతలను ఘనంగా సత్కరించిన పాఠశాల ఉపాధ్యాయులనుప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, ఎస్.కె హుస్సేన్,ధనకొండ ఉపేందర్, విద్యార్థుల,తల్లిదండ్రులు గ్రామస్థులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గోని విజయవంతం చేశారు.

పాఠశాలలకు అభివృద్ధికి సహకరించిన దాతలు:-

1) కటికి కిరణ్ కుమార్ ( మల్లారం సర్పంచ్)

( స్కూలు అభివృద్ధికి ధనం )2. కటికి వెంకయ్య నాయుడు (సౌండ్ సిస్టమ్)3). కటికి శ్రీనివాసరావు (కంప్యూటర్)4).గుడిపల్లి భిక్షం , గుడిపల్లి కృష్ణయ్య (కంప్యూటర్)5). అయినాల రామలింగేశ్వరరావు ( కలర్ ప్రింటర్)6). కర్నాటి లక్ష్మారెడ్డి , మేడి అప్పారావు ( ఆట దుస్తులు, టై,బెల్టు బాడ్జెస్)7). పెరిక నాగేశ్వరరావు ( రిఫ్రిజిరేటర్ )8). ధరావత్ రాములు, ధరావత్ కృష్ణయ్య ( స్కూల్ యూనిఫామ్, షూస్ ) 9). గాదె నరసింహరావు ( పాఠశాల అభివృద్ధికి ధనం) 10). షేక్ జానిమియా , 11). షేక్ లాల్ , షేక్ యాకూబ్ పాషా ( పాఠశాల అభివృద్ధికి ధనం)తదితరులు పాఠశాలకు సహకరించారని తెలిపారు.



# మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

### ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత

చెన్నై,ఫిబ్రవరి6 మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

# మిర్చిరైతులకు మంచి రోజులు

### వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం



వరంగల్,ఫిబ్రవరి6 మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.

# భయభ్రాంతులకు గురిచేసేలా జగన్ యాత్ర

### మందీబార్బలంతో పరామర్శలా: ఎంపి

అమరావతి,ఫిబ్రవరి6 .ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జగన్ పర్యటనలు సాగుతున్నాయని ఎంపీ అప్పలనాయుడు విమర్శించారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని టీడీపీ ఎంపీ అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే జగన్.. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జోగి రమేష్ ఇంటికి వెళ్తున్నారని అన్నారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన వ్యక్తుల ఇంటికి పరామర్శకు వెళున్నారని మండిపడ్డారు. జగన్ పర్యటనలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయని ఎంపీ ధ్వజమెత్తారురాష్ట్రం సుభిక్షంగా ఉండేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతుంటే.. దానికి జగన్ ఆటంకం కలిగిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. జగన్ పర్యటనలపై ప్రజలు విసుక్కుంటున్నారని.. వైసీపీ నేతలు బూతు పురాణాలు తగ్గించాలని కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏదో ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళున్నట్టు జగన్ తన పర్యటనలు చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సమాజానికి మార్గదర్శకంగా రాజకీయ నేతలు ఉండాలని హితవుపలికారు. వైసీపీ నేతలు.. వంగవీటి రంగా కోసం ఎప్పుడైనా విజయవాడలో ఒక్క కార్యక్రమమైనా చేశారా? అని ప్రశ్నించారు. దేశ రాజధాని ఢిల్లీలో తిరుపతి లడ్డూపై చర్చ జరుగుతోందని.. ఎవరైనా లడ్డూ ఇస్తే ఎవరి హయాంలో తయారయ్యిందని అడుగుతున్నారని ఎంపీ పేర్కొన్నారు. కాపులకు, బీసీలకు రక్షణగా ఉన్నది టీడీపీ మాత్రమే అని స్పష్టం చేశారు. తనలాంటి వారిని చట్టసభలకు పంపిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఎంపీ అప్పలనాయుడు ప్రశంసించారు.

# బానిస భావజాలంలో విమర్శల జోరు !





హైదరాబాద్,ఫిబ్రవరి 6 అక్షరం న్యూస్;

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్‌ల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యవభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు.

ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటిం చింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచి ది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

# మార్చిలో ప్రారంభానికి సిద్ధమైన సనత్‌నగర్ ఆస్పత్రి

- మంత్రి ఆదేశాలతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలన
- ఫిబ్రవరి 28లోగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశం
- ఫిబ్రవరి 12 నుంచి విధుల్లోకి 100 మంది వైద్య సిబ్బంది

హైదరాబాద్,ఫిబ్రవరి6 సనత్‌నగర్ తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను మార్చిలో ప్రారంభించేందుకు చేపట్టిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణాన్ని విస్తృతంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ ప్రతినిధులతో కలిసి అన్ని అంతస్తులలో కొనసాగుతున్న పనులను సమీక్షించారు. ఎమర్జెన్సీ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, సెంట్రల్ స్టెరైల్ సర్వీసెస్ విభాగం సిద్ధతను ప్రత్యేకంగా పరిశీలించారు. ఫిబ్రవరి 28లోగా మిగిలిన అన్ని సివిల్, మౌలిక వసతుల పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆసుపత్రి అంతటా సైన్‌బోర్డులు వంటి సహాయక వసతులను ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈపీసీ పరిధిలోని వైద్య పరికరాలన్నీ ఇప్పటికే అమర్చినట్లు కాంట్రాక్టర్ వెల్లడించగా, మొత్తం 540 వైద్య మరియు అనుబంధ పరికరాల కొనుగోలు పక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఆసుపత్రి కార్యకలాపాల ప్రారంభానికి ముందుగా పరికరాల పరీక్షలు, ట్రయల్ రన్స్ నిర్వహించేందుకు వైద్య, సాంకేతిక సిబ్బందిని వెంటనే నియమించాలని వైద్య విద్యా డైరెక్టర్‌ను ఆదేశించారు. ఫిబ్రవరి 12 నుంచి 28 మధ్య తొలి దశలో 100 మంది వైద్య, పారా వైద్య మరియు హౌస్‌కీపింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. నెలాఖరుకు పూర్తి సిబ్బంది నియామకం పూర్తవుతుందని వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి మరో కీలక ప్రభుత్వ వైద్య సంస్థగా ఇది నిలవనుందని అధికారులు తెలిపారు.

# వాట్సాప్ మీ సేవకు ఆదరణ

### 3.25 లక్షల మందికి డిజిటల్ పౌర సేవలు

హైదరాబాద్,ఫిబ్రవరి6 తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ మీ సేవ విధానానికి అత్యధిక ప్రజాదరణ లభించిందని సర్కార్ శుక్రవారం వెల్లడించింది. దీంతో ఇప్పటివరకూ 3.25 లక్షల మందికి డిజిటల్ పౌర సేవలు అందినట్లు వివరించింది. ఈ వాట్సాప్‌లో 4.5 లక్షల మంది నమోదు చేసుకోగా.. 3.25 లక్షల మంది ఈ సేవలు పొందినట్లు గణాంకాలతో సహా విశదీకరించింది. కాగా, 24 గంటలపాటు 8096958096 వాట్సాప్ నంబర్ ద్వారా సేవలు అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. పది కంటే ఎక్కువ శాఖలకు చెందిన 581 రకాల సేవలను ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా అందుబాటులో తీసుకువచ్చింది. క్యాస్ట్, ఆదాయం, బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం ఈ వాట్సాప్ నెంబర్‌ను అత్యధికంగా వినియోగించినట్లు గుర్తించింది. మీ సేవా స్టేటస్, సర్టిఫికేట్ డౌన్‌లోడ్ అన్నీ వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదే పదే మీ సేవా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా ఈ సేవలు అందిస్తోందని వివరించింది. 2025 నవంబర్ 18వ తేదీన ఈ సేవలను తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రారంభించారు. డిజిటల్ అవగాహన లేని వారికీ సులభంగా ఈ సేవలు అందిస్తోంది. అలాగే ఈ వాట్సాప్ మీ సేవ ద్వారా 31 దేవాలయ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దేవుని దర్శనం, వసతితోపాటు సేవలన్నీ ఈ వాట్సాప్‌లోనే బుకింగ్ చేసుకునే అవకాశాన్ని ఈ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక రానున్న రోజుల్లో 108, 101, 102 ఎమ్జర్గ÷న్సీ సేవలను సైతం ఈ వాట్సాప్ నెంబర్‌కు అనుసంధానం చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 5వేలకు పైగా ఉన్న మీ సేవా కేంద్రాల్లో రోజుకు 80 వేల నుంచి లక్ష మంది వరకూ సేవలు పొందుతున్నారు. 2023 నవంబర్ 1 నుంచి 2026 జనవరి 31వ తేదీ వరకూ 5.98 కోట్ల లావాదేవీలు జరిగాయని తెలిపింది. వాటి విలువ రూ.3,811 కోట్లు ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# గ్రామసభలో స్టాళ్లను పరిశీలించిన చంద్రబాబు

### గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం

కర్నూలు,ఫిబ్రవరి6 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా 'మీ భూమి ? మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని, రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో హర్షాతిరేకాలను కలిగించింది. గ్రామసభా ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులు, గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ హక్కులు, భూ రికార్డుల తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. 'తలసరి ఆదాయం వివరాలన్నీ ముందుగానే నేను చదువుకొని వచ్చాను' అని పేర్కొంటూ, కాకి లెక్కలు కాకుండా కరెక్ట్ డేటా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిరికి సీఎం చంద్రబాబు స్పష్టంగా సూచించారు. అధికారులు సమగ్ర అవగాహనతో, బాధ్యతగా సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సరైన డేటా, స్పష్టమైన విశ్లేషణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. బుడగ జంగాల అంశంపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని గతంలోనే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించానని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు రిజర్వేషన్లు మినహా అందే అన్ని ప్రయోజనాలు బుడగ జంగాలకూ అందేలా నిన్ననే సంతకం చేశానని వెల్లడించారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చేంత వరకు వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## విన్నర్‌కు జాక్‌పాట్..

**ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కు బీసీసీఐ భారీగానే నజరానా అందించనుంది...**



ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కు బీసీసీఐ భారీగానే నజరానా అందించనుంది. మొత్తంగా రూ.10 కోట్లు కేటాయించింది. విభాగాల వారీగా ఈ డబ్బును కేటాయించారు. ప్రధానంగా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో గెలిచిన జట్టు అత్యధిక వాటా పొందుతుంది. అయితే ఫైనల్ లో ఆర్సీబీ గెలిచి చరిత్ర కూడా సృష్టించింది. టోర్నీ చరిత్రలోనే అత్యధిక పరుగులు చేసిన జట్టుగా నిలిచింది. ఇక నాలుగు సీజన్లలోనూ టేబుల్ టాపర్ గా ఉన్న జట్టు ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు భారీగా రూ. 6 కోట్లు గెలుచుకుంది. ఢిల్లీ క్యాపిటల్ మూడు కోట్లు అందుకుంటుంది. అంతే కాదు వ్యక్తిగత ప్రశంసలు, ఆర్థిక బహుమతులు కూడా అందుకుంటారు. ఇక ఈ మ్యాచ్ లో స్మృతి (87) జార్జియా హోల్ (79) తో అదరగొట్టారు. ఇప్పటివరకు ఢిల్లీ ప్రతిసారి ఫైనల్ కు వచ్చి ఓడిపోతూ వస్తోంది. రెండోసారి కప్పును ఆర్సీబీ కైవసం చేసుకుంది. 2023, 2025లో ముంబై.. 2024, 2026లో ఆర్సీబీ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ విజేతలుగా నిలిచాయి. అయితే ఢిల్లీ మాత్రం నాలుగు సార్లు ఫైనల్ చేరింది కానీ.. టైటిల్ మాత్రం సొంతం చేసుకోలేక పోయింది. ఒక ఉమెన్స్ ప్రీమియర్ లీ 2026లో విజేతగా నిలిచిన ఆర్సీబీకి అభినందనలు కూడా వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ఆర్సీబీ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. స్మృతి అందరిని గర్వపడేలా చేసిందని క్రికెటర్ కోహ్లీ కూడా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభినందనలు తెలిపారు. టోర్నమెంట్లో అందరూ ఉత్తమ ప్రదర్శనతో అద్భుత విజయం సాధించారని అంటూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా వారికి కంగ్రాట్స్ చెప్పారు. ఈసారి కూడా కప్పు మనదే అంటూ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కొన్ని రోజుల క్రితమే ప్రియుడితో అనూహ్య పరిస్థితిలో పెళ్లి రద్దయిన స్మృతి మందన్నా ఏమాత్రం తగ్గలేదు.. అందుకే విజయం కూడా వరించక తప్పలేదు. పలు రకాలుగా ఆమెపై సోషల్ మీడియాలో ప్రచారం జరిగినా.. కానీ పట్టించుకోకుండా కొన్ని రోజులకే ఆమె మళ్ళీ బ్యాట్ పట్టారు. శ్రీలంక సిరీస్‌లో పర్వాలేదు అనిపించినా.. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 లో ఆర్సీబీ సారథిగా మరోసారి సత్తా చాటారు. సీజన్లో అత్యధిక పరుగులు చేయడమే కాకుండా ఫైనల్ లో అసలైన ఛాంపియన్‌గా స్మృతి నిరూపించారు.

### ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు..

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం ఇషాన్ కిషన్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడని తెలిపాడు. న్యూజిలాండ్, సౌతాఫ్రికాతోనే కాకుండా దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ ఇషాన్ కిషన్ సత్తా చాటాడని సూర్యకుమార్ యాదవ్ గుర్తు చేశాడు.న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. తిలక్ వర్మ గైర్హాజరీలో తుది జట్టులో అవకాశం అందుకున్న ఇషాన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. న్యూజిలాండ్‌తో ఆఖరి టీ20లో శతకం బాదిన ఇషాన్ కిషన్.. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లోనూ హాఫ్ సెంచరీతో రాణించి నిలకడను చాటుకున్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోయాడు.

# వరల్డ్ రికార్డులు బద్దలుకొట్టిన వైభవ్

హరారే వేదికగా జరుగుతున్న అండర్-19 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత యువ జట్టు బ్యాట్‌తో పెను తుఫాన్ సృష్టించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన తుది సమరంలో తొలుత బ్యాటింగ్ చేపట్టిన టీమిండియా మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచింది. ఫైనల్ మ్యాచ్ అనే ఒత్తిడిని ఏమాత్రం లెక్కచేయని భారత ఆటగాళ్లు స్కోర్ బోర్డు పరుగులు పెట్టేలా చేశారు. వచ్చిన వాళ్లు వచ్చినట్లు బాదుతూ.. మొత్తంగా 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయిన టీమిండియా 411 పరుగులు చేసింది. ఇంగ్లండ్ విజయం సాధించాలంటే 412 పరుగులు చేయాల్సిందే. ఈ మ్యాచ్‌కు అసలు హీరోగా నిలిచిన ఆటగాడు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ. తొలి ఓవర్లలోనే ఫోర్లు, సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించిన వైభవ్ ఇంగ్లాండ్ బౌలింగ్ దాడిని పూర్తిగా చీల్చిచెండాడు. కేవలం 55 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ఫైనల్ మ్యాచ్‌కు కావాల్సిన మజాను





అందించాడు. శతకం తర్వాత కూడా ఆగకుండా మరో గేర్ వేసిన అతడు 25 బంతుల్లోనే 75 పరుగులు జోడించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. చివరకు క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగినా అతడి ఇన్నింగ్స్ మ్యాచ్ దిశను పూర్తిగా భారత్ వైపుకు తిప్పింది. వైభవ్ ఇన్నింగ్స్ గణాంకాలు చూస్తే ఏ స్థాయి విధ్వంసం జరిగిందో అర్థమవుతుంది. మొత్తం ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, 15 సిక్సులు బాదిన అతడు ఇంగ్లాండ్ బౌలర్లకు నిద్రలేని రాత్రిని మిగిల్చాడు. ఈ ప్రదర్శనతో ప్రపంచ కప్ ఫైనల్ చరిత్రలో అరుదైన రికార్డులు అతడి ఖాతాలో చేరాయి. వైభవ్ విధ్వంసంతో భారత జట్టు భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. 29 ఓవర్లు పూర్తయ్యే సరికి భారత్ 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 275 పరుగులు చేసింది. క్రీజ్‌లో వేదాంత్ త్రివేది నిలకడగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. అతడితో పాటు విహాన్ మల్హోత్రా సహకారం అందించాడు. ఈ మ్యాచ్‌తో వైభవ్ సూర్యవంశీ పలు చారిత్రక ఘనతలు సాధించాడు. అండర్-19 వరల్డ్ కప్ చరిత్రలో వేగవంతమైన సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అంతకుముందు ఇదే టోర్నీలో ఆస్ట్రేలియా బ్యాటర్ విల్ అత్యంత వేగంగా శతకం సాధించాడు. ఇప్పుడు ఆ జాబితాలో వైభవ్ పేరు బలంగా నిలిచింది. అంతేకాదు, అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్‌లో శతకం సాధించిన మూడో భారత బ్యాటర్‌గా సూర్యవంశీ రికార్డుల పుటలోకి అడుగుపెట్టాడు. ఇప్పటికే ఉన్ముక్త్ చంద్, మంజోత్ కల్రా ఈ ఘనత సాధించగా ఇప్పుడు వైభవ్ కూడా ఆ సరసన నిలిచాడు. మరొక విశేషం ఏమిటంటే ప్రపంచ కప్ ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సులు బాదిన ఆటగాడిగా కూడా వైభవ్ రికార్డు నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో అతడు బాదిన 15 సిక్సులు టోర్నీ చరిత్రలోనే అత్యధికం కావడం విశేషం. ఈ ప్రదర్శనతో భారత యువ జట్టు టైటిల్ దిశగా బలమైన అడుగు వేసింది. మొత్తంగా చూస్తే ఈ ఫైనల్ మ్యాచ్ భారత యువ క్రికెట్ శక్తిని మరోసారి ప్రపంచానికి చూపించింది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ ఆటతో అభిమానుల్లో కొత్త ఆశలు చిగురించాయి.

## సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస

టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్




పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.

# అండర్-19 ప్రపంచకప్ భారత్ కైవసం




**ఆరోసారి వైభవంగా.. సూర్యవంశీ సూపర్ సెంచరీ**

**ఫైనల్లో ఇంగ్లండ్‌పై అద్భుత విజయం**

ప్రతిష్టాత్మక ప్రపంచకప్ టోర్నీల్లో భారత్ విజయ ప్రస్థానం దిగ్విజయంగా కొనసాగుతున్నది. సరిగ్గా రెండేండ్ల క్రితం కరీబియన్ దీవుల్లో మొదలైన టీమ్ఇండియా మెగాటోర్నీల వేటలో మరో కప్ చేరింది. రోహిత్‌శర్మ, హర్మన్‌ప్రీత్‌కౌర్‌ను అనుసరిస్తూ ఆయూశ్ నాయకత్వంలోని యువ భారత్..అండర్-19 ప్రపంచకప్‌లో విజయబావుటా ఎగురవేసింది. మెగాటోర్నీలో అపజయమెరుగని భారత్..రికార్డు స్థాయిలో ఆరోసారి కప్‌ను సగర్వంగా ముద్దాడింది. 14 ఏండ్ల చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ(175) సూపర్ సెంచరీతో విజృంభించిన వేళ భారీ స్కోరు(411/9) అందుకున్న టీమ్ఇండియా..ఇంగ్లండ్‌పై చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకుంది. నూనుగుమీసాల సూర్యవంశీ సునామీ ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్‌పై వీరవిహారం చేశాడు. విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ వారసులమని నిరూపించుకుంటూ అండర్-19 ప్రపంచకప్‌పై చెరుగని ముద్రవేశారు.

హరారే: అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ టైటిల్ విజేతగా నిలిచింది. టైటిల్ ఫేవరేట్ హోదాకు తగ్గట్లు మెగాటోర్నీలో అపజయమెరుగని యువ భారత్ ఆరోసారి వరల్డ్‌కప్‌ను తమ సొంతం చేసుకుంది. శనివారం పరుగుల వరద పారిన ఫైనల్ పోరులో ఇంగ్లండ్‌పై టీమ్ఇండియా 100 పరుగుల తేడాతో చరిత్రాత్మక విజయాన్ని అందుకుంది. మెగాటోర్నీలో ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ముందుకు సాగిన ఆయూశ్ మాత్రె సారథ్యంలోని యువ భారత్..విజయదుందుభి మోగించింది. తొలుత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(80 బంతుల్లో 175, 15ఫోర్లు, 15సిక్స్‌లు) ధనాధన్ సెంచరీకి తోడు కెప్టెన్ ఆయూశ్ మాత్రె(53), అభిజ్ఞాన్ కుందు(40) రాణించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 411/9 స్కోరు చేసింది. హైదరాబాదీ బ్యాటర్ ఆరోన్ జార్జ్ (9)నిరాశపరిచినా..సూర్యవంశీ తన సహజసిద్ధమైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు.

55 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్న ఈ బీహారీ బుడతడు ఒకానొక దశలో డబుల్ సెంచరీపై కన్నేశాడు. సూర్యవంశీ బాదుడుకు టీమ్ఇండియా 500 మార్క్ అందుకుంటుదనుకున్న అభిమానులకు అతని నిష్క్రమణతో నిరాశే ఎదురైంది. జేమ్స్ మింటో(3/63), అలెక్స్ గ్రీన్(2/49) ఆకట్టుకున్నారు. లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. కాలెబ్ ఫాల్క్‌నర్(115) సెంచరీతో ఒంటరిపోరాటం చేసినా లాభం లేకపోగా, బెన్ డాకిన్స్(66) రాణించాడు. అంబరీశ్(3/56) మూడు వికెట్లు తీయగా, దీపేశ్(2/64), కనిష్క్(2/63) రెండేసి వికెట్లు దక్కించుకున్నారు. అద్భుత



ప్రదర్శనతో భారత ప్రపంచకప్ విజయంలో కీలకంగా వ్యవహరించిన వైభవ్ సూర్యవంశీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ దక్కింది.

### వైభవ్ ధనాధన్:

టీమ్ఇండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోమారు తన సత్తా ఏంటో ప్రపంచ వేదికపై చూపెట్టాడు. టోర్నీ ఏదైనా ఆకాశమే హద్దుగా చెలరేగడం నైజంగా మార్చుకున్న సూర్యవంశీ..అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లోనూ అదే చేసి చూపెట్టాడు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో 20 పరుగులకే సహచర ఓపెనర్ ఆరోన్ ఔటైన వేళ తాను ఉన్నానంటూ సూర్యవంశీ చెలరేగిన తీరు నభూతో నభవిష్యత్. ఇంగ్లండ్ బౌలర్లను ఉతికిఆరేస్తూ సూర్యవంశీ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. పిచ్‌పై బంతి పడటం ఆలస్యం..తన ట్రేడ్‌మార్క్ షాట్లతో అలవోకగా ఫోర్లు, సిక్స్‌లు కొట్టడంతో ఇంగ్లండ్ బౌలర్లు చేష్టలుడిగిపోయారు. సూర్యవంశీ ధాటికి తొలి 10 ఓవర్లు ముగిసే సరికి భారత్ 79/1 స్కోరు చేసింది. మరో ఎండ్‌లో ఆయూశ్ అండగా మరింత రెచ్చిపోయిన వైభవ్ 32 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. అయితే మరో 50 పరుగులు చేరుకునేందుకు వైభవ్ 23 బంతులు అవసరమయ్యాయి. అంటే ఈ యువ బ్యాటర్ విధ్వంసం ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. 71 బంతుల్లో 151 చేరుకున్న వైభవ్‌ను అడ్డుకునేందుకు ఇంగ్లండ్ ఎన్ని రకాలుగా ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. పోటీపడి సిక్స్‌లు, ఫోర్లు బాదడంతో టీమ్ఇండియా స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. డబుల్ సెంచరీ దిశగా సాగుతున్న క్రమంలో లమ్స్‌డెన్ బౌలింగ్‌లో కీపర్ రూ క్యాచ్‌తో వైభవ్ నిష్క్రమించడంతో ఇంగ్లండ్ ఊపిరి పీల్చుకుంది. ఆ తర్వాత వేదాంత్(32), విహాన్(30), అభిజ్ఞాన్(40), కనిష్క్(37 నాటౌట్) తలా కొన్ని పరుగులు చేయడంతో భారీ స్కోరు సాధ్యమైంది.

### ఫాల్క్‌నర్ పోరాడినా:

భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు మెరుగైన శుభారంభం దక్కింది. ఓపెనర్లు డాకిన్స్, మూర్స్(17) ధాటి ఆడటంతో ఇంగ్లండ్ దూకుడు కనబరిచింది. వీరికి తోడు మయేస్(45) ఉన్నంతసేపు బ్యాటు ఝులిపించడంతో ఒక దశలో ఇంగ్లండ్ 173/3 మెరుగ్గా కనిపించింది. టీమ్ఇండియా బౌలర్ల ధాటికి వరుసగా వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను ఫాల్క్‌నర్ ఆదుకునే ప్రయత్నం చేశాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609